జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | సోమవారం 29 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక :165 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం పౌర్ణమి, ఏడవాహ స్వర్ణము, జ్యేష్ఠ స్వర్ణము సూర్యోదయం: 5:29 సూర్యాస్తమయం: 6:32 చంద్రోదయం: 6:10 చంద్రాస్తమయం: లేదు, తిథి: పౌర్ణమి త. 4:16 వరకు, తదుపరి పాడ్యమి, నక్షత్రం: మూల త. 3:48 వరకు, తదుపరి పూర్వాషాఢ, యోగం: శుక్లం మ. 2:59 వరకు, తదుపరి బ్రహ్మం, కరణం: భద్ర మ. 3:16 వరకు, తదుపరి బవ త. 4:16 వరకు, తదుపరి బాలవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

## కేంద్ర మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధం!



- మోదీ కేబినెట్‌లో మార్పులు- చోటు దక్కేది ఎవరికి?
- మోదీ కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై పెరుగుతున్న ఊహాగానాలు
- యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం
- బంగాల్‌లో ఎంపీలకు మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు ప్రచారం

## తోతాపురి మామిడి రైతులను
# ఆదుకోవాలి

- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు సీఎం చంద్రబాబు లేఖ
- తోతాపురి మామిడి రైతులను ఆదుకోవాలంటూ కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ
- మామిడి పల్ప్ ఎగుమతులు నిలిచిపోయాయని లేఖలో పేర్కొన్న సీఎం
- రైతులను ఆదుకునేలా రూ.281 కోట్ల ఆర్థికసాయం చేయాలన్న సీఎం



**అమరావతి**

రాష్ట్రంలోని తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్ని అధిగమించేందుకు చొరవ తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం లేఖ రాశారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం- పీడీపీఎస్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ పరిణామాలతో మ్యాంగో పల్ప్ ఎగుమతులు నిలిచిపోవడం, పరిశ్రమలు కొనుగోళ్లు నిలిపివేయడంతో మార్కెట్‌లో తోతాపురి ధరలు పడిపోయాయని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు. మామిడి రైతులను ఆదుకునేందుకు కేంద్రం రూ.281 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. దేశంలోనే మామిడి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందని, రాష్ట్రవ్యాప్తంగా 3.99 లక్షల హెక్టార్లలో సాగవుతూ 52.65 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తోందని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప జిల్లాల్లో దాదాపు 91,011 హెక్టార్లలో తోతాపురి రకం సాగవుతోందని చంద్రబాబు తెలిపారు. దీని ద్వారా 8.65 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తూ లక్షలాది రైతు - మిగతా3లో

## ప్రభుత్వ బడుల్లో
# స్మార్ట్ కిచెన్లు

- జగన్ ఆరోపణలపై మంత్రి లోకేశ్ తీవ్ర విమర్శలు
- స్మార్ట్ కిచెన్లపై రాజకీయ విమర్శలు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- వేతనాలపై ఆరోపణలు నిరాధారమన్న మంత్రి లోకేశ్?



**అమరావతి**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పరిశుభ్రత, నాణ్యత, రుచితో కూడిన మధ్యాహ్న భోజనం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ కిచెన్లపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను కూడా రాజకీయ కోణంలో - మిగతా3లో



### నా పిలుపుతో బంగారం కొనుగోళ్లు తగ్గించారు

- సంక్షోభం వేళ ప్రజల సహకారం ప్రశంసనీయం
- మన్ కీ బాత్ 135వ ఎపిసోడ్‌లో ప్రజల చొరవను ప్రశంసించిన ప్రధాని
- బంగారం కొనుగోళ్ల తగ్గించాలన్న పిలుపుకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్న మోదీ

## మళ్లీ భగ్గుమన్న పశ్చిమాసియా..

- అమెరికా దాడులకు ప్రతీకారంగా బహ్రెయిన్, కువైట్ లను టార్గెట్ చేసిన ఇరాన్
- కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు
- తమపై అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా ఈ చర్య చేపట్టినట్లు ఇరాన్ ప్రకటన
- ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన
- ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి తీవ్రమైన హెచ్చరిక



# సంతానం భారం కాదు, సంపద




- పిల్లల పెంపకంలో తండ్రి బాధ్యత తీసుకోవాలి : సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా పల్స్ పోలియో కార్యక్రమం
- చిన్నారులకు పోలియో చుక్కలు వేసి తల్లిదండ్రులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- పరిస్థితులు మారాయి – ఇప్పుడు సంతానం భారం కాదు సంపదన్న సీఎం

**అమరావతి**

జాతీయ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, విమానాశ్రయాలు, మార్కెట్లు వంటి రద్దీ ప్రదేశాల్లో పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ క్రమంలోనే తన క్యాంప్ కార్యాలయంలో పిల్లలకు సీఎం చంద్రబాబు పోలియో చుక్కలు వేశారు. అనంతరం చిన్నారుల - మిగతా3లో





### ముంబై మొహర్రం ఊరేగింపులో భారీ కుట్ర భగ్నం

- 15,000 మందిని చంపేందుకు యత్నం!
- నిందితుడి నుంచి 14,900 విషపూరిత క్యాప్సూల్స్ స్వాధీనం
- 15,000 మందిని చంపాలన్నదే తన లక్ష్యమని నిందితుడి వాంగ్మూలం
- నొప్పి నివారణ మందులని చెప్పి విలువల మందు పంపిణీ
- సకాలంలో స్పందించి భారీ ప్రాణనష్టాన్ని నివారించిన పోలీసులు

## జనసంద్రమైన
# స్వర్ణాల చెరువు



- మూడో రోజు రొట్టెల పండగకు పోటెత్తిన భక్తులు
- మూడో రోజు కోలాహలంగా రొట్టెల పండగ
- స్వర్ణాల చెరువు వద్ద నెలకొన్న భక్తుల కోలాహలం

## సౌదీలో ఘోర ప్రమాదం..

- హెలికాప్టర్ కుప్పకూలి 14 మంది దుర్మరణం
- సౌదీ అరేబియాలో కుప్పకూలిన అరామ్కో హెలికాప్టర్
- ప్రమాదంలో 14 మంది సౌదీ పౌరులు మృతి
- రస్ తనూరా తీరంలో ఆదివారం ఉదయం ఈ ఘటన
- ప్రమాద కారణాలపై సౌదీ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశం
- మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ సంతాపం



# నా పిలుపుతో బంగారం కొనుగోళ్లు తగ్గించారు

పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని పేర్కొన్నారు. తన పిలుపులను కేవలం మద్దతు ఇవ్వడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రజలను బంగారం కొనుగోళ్లు తగ్గించాలని, ఇంధన వినియోగాన్ని నియంత్రించాలని చేసిన విజ్ఞప్తులకు దేశ ప్రజలు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఆదివారం ప్రసారమైన 135వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే భారత్ సాధించిన పలు కీలక విజయాలను ప్రస్తావించారు. 'ప్రజలు తమ రోజువారీ జీవితంలో చేసిన చిన్న మార్పులే పెద్ద ప్రభావాన్ని చూపుతున్నాయి. బంగారం కొనుగోళ్లు తగ్గించాలన్న నా పిలుపును ప్రజలు అనుసరించారు. అనేక కుటుంబాలు ఈసారి పెళ్లిళ్ల కోసం కొత్త బంగారం కొనుగోలు చేయకూడదని నిర్ణయించుకున్నాయి. అవసరం అయితే పాత బంగారాన్ని రీసైకిల్ చేసి కొత్త ఆభరణాలు తయారు చేసుకుంటున్నారు. ఇది బాధ్యతాయుతమైన ఆర్థిక నిర్ణయం. అలాగే ప్రజలు ఈ సమయంలో విదేశీ ప్రయాణాలను వాయిదా వేసుకుంటున్నారు. దేశీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. కార్‌పూలింగ్, ఇంధన పొదుపు, విదేశీ ప్రయాణాల తగ్గింపు వంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి మేలు చేస్తున్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఇచ్చిన సూచనలకు ప్రజలు సహకరించడం దేశ ఐక్యతకు నిదర్శనం. ప్రజల భాగస్వామ్యంతోనే దేశం ఇలాంటి సంక్షోభ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనగలదు' అని ప్రధాని మోదీ అన్నారు.

**దేశ భద్రత, స్వయం సమృద్ధిపై ప్రధాని మోదీ ప్రశంసలు**

దేశ భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్? వేగంగా



ముందుకు సాగుతోందని ప్రధాని మోదీ తెలిపారు. 2026 తొలి ఆరు నెలలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో, ఈ కాలంలో భారత్ అనేక రంగాల్లో గొప్ప విజయాలు సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రక్షణ రంగంలో వచ్చిన పురోగతి దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. స్వదేశీ ఉత్పత్తులు, ఆధునిక సాంకేతికత, బలమైన రక్షణ వ్యవస్థలతో భారత్ త్వరితగతిన ఆత్మనిర్భరత వైపు దూసుకుపోతోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దేశంలో తయారైన సైనిక సాంకేతికత, స్వదేశీ ఉత్పత్తుల పెరుగుదలతో భారత్ మరింత శక్తివంతంగా మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. విమానయాన రంగంలోనూ భారత్ కీలక విజయాన్ని సాధించిందని తెలిపారు. స్వదేశీ సి-295 సైనిక రవాణా విమానం తొలి విజయవంతమైన ప్రయాణం పూర్తి చేసిందని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా దేశంలోనే 40 విమానాలు తయారవుతున్నాయని, ఇది ఎంఎస్ఎంఈలు, ఏరోస్పేస్ రంగాలకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోందని ఆయన వివరించారు. అలాగే ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యం మరింత బలపడుతోందని చెప్పారు. ఇక ఇటీవల జరిగి అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా 2,500కు పైగా ప్రదేశాల్లో వివిధ యోగా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. వీటిలో కోట్లాది మంది ప్రజలు పాల్గొన్నారని చెప్పారు. అహ్మదాబాద్‌లో నిర్వహించిన 'ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్' గురించి కూడా పెద్ద ఎత్తున చర్చ జరిగిందని, ఇందులో భారత్ మొత్తం 114 పతకాలను (102 స్వర్ణ పతకాలతో సహా) గెలుచుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో పతకాల పట్టికలో భారత్ అగ్రస్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు.

**నలంద విశ్వవిద్యాలయంపై ప్రశంసలు**

నలంద విశ్వవిద్యాలయం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రధాని మోదీ ప్రశంసించారు. భారతదేశ ప్రాచీన జ్ఞాన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన నలంద విశ్వవిద్యాలయం, ఆధునిక విద్యా వ్యవస్థతో పాటు పురాతన భారతీయ విలువలను సమన్వయం చేస్తూ కొత్త తరానికి మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. రెండేళ్ల క్రితం నలంద విశ్వవిద్యాలయం నూతన ప్రాంగణాన్ని ప్రారంభించే అవకాశం తనకు లభించిందని గుర్తుచేసుకున్న ప్రధాని, ఈ సంస్థ భారతీయ ప్రాచీన 'శాస్త్రార్థ' సంప్రదాయాన్ని తిరిగి తీసుకొచ్చిందని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచం సాంకేతిక విప్లవం దిశగా వేగంగా పయనిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రోజూ కొత్త పరిశోధనలు, ఏఐ ఆవిష్కరణలు వెలుగులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. అయితే కొత్త సాంకేతికతను స్వీకరిస్తూనే మానవ సృజనాత్మకతను ఎలా కాపాడుకోవాలి? ఆధునికతతో ముందుకు సాగుతూనే మన మూలాలతో ఎలా అనుసంధానమై ఉండాలి? అనే ప్రశ్నలు ఈ కాలంలో అత్యంత ముఖ్యమైనవని ఆయన అన్నారు. దేశంలోని ఇతర ఉన్నత విద్యా సంస్థలు కూడా నాలందా విశ్వవిద్యాలయం తరహాలో ఇలాంటి కార్యక్రమాలను అమలు చేయాలని ప్రధాని సూచించారు.

# కేంద్ర మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధం!

త్వరలో కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందే మంత్రివర్గంలో మార్పులు ఉండొచ్చని ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు తెలిపాయి. ఈనెల 23న ప్రధాని నరేంద్రమోదీ, 25న హోం మంత్రి అమిత్ షా, రాష్ట్రపతి ద్రౌపదిముర్ముతో సమావేశం కావడంతో కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై ఊహాగానాలు జోరందుకున్నాయి. అవి మర్యాదపూర్వక భేటీలు అని చెబుతున్నప్పటికీ మంత్రివర్గ మార్పులపై చర్చ జరిగినట్లు భావిస్తున్నారు. సాధారణంగా జులై మూడోవారంలో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమవుతాయి. దీంతో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ కూడా జులైలో జరిగే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ బిజీ షెడ్యూల్ ఆధారంగా కేబినెట్ విస్తరణ తేదీని ఖరారు చేయనున్నారు.

**యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం**

బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ నేతృత్వంలో కొత్త టీమ్‌ను ప్రకటించే సమయంలోనే కేంద్ర మంత్రివర్గంలోనూ మార్పులు ఉంటాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. యువ నేతలకు పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. కొందరు మంత్రులకు పార్టీ బాధ్యతలు అప్పగించటంతోపాటు అలాగే పార్టీ బాధ్యతలు చూస్తున్న కొందరిని మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయని సమాచారం. గతవారం కొందరు కేంద్ర సహాయమంత్రులతో బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ చర్చలు జరిపారు. ఇప్పటికే ఇద్దరు కేంద్రమంత్రులు పంకజ్ చౌదరి, హర్ష్ మల్హోత్రాకు ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.

**వారు కేంద్ర మంత్రి పదవుల నుంచి తప్పుకునే అవకాశం**

ఇక, బీజేపీలో 'ఒక వ్యక్తికి ఒకే పదవి' నిబంధన ఉన్నందున వారు కేంద్ర మంత్రి పదవుల నుంచి తప్పుకునే అవకాశం ఉంది. కేంద్ర మంత్రులు జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్ బిట్టులను బీజేపీ రాజ్యసభకు తిరిగి నామినేట్ చేయలేదు.



వారి పదవీకాలం జూన్ 21తో ముగిసింది. జార్జ్ కురియన్ ఇప్పటికే తన పదవికి రాజీనామా చేయగా, బిట్టు కొనసాగుతున్నారు. వచ్చే ఏడాది జరిగే పంజాబ్ ఎన్నికలపై దృష్టి సారించాలని ఆయనకు సూచించనున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున ఆ రాష్ట్రాలకు మోదీ కేబినెట్‌లో ఎక్కువ ప్రాధాన్యం కల్పించే అవకాశం ఉంది.

**బంగాల్‌లో ఎంపీలకు మంత్రివర్గంలో అవకాశం!**

బంగాల్‌లో బీజేపీ ఘనవిజయం సాధించినందున అక్కడి ఎంపీలకు మంత్రివర్గంలో అవకాశం దక్కవచ్చని తెలుస్తోంది. అలాగే తృణమూల్ కాంగ్రెస్, శివసేన-యూబీటీ రెబల్ ఎంపీలకు కూడా స్థానం కల్పించవచ్చని సమాచారం. షిండే నేతృత్వంలోని శివసేనలో చేరిన యూబీటీ రెబల్ ఎంపీల్లో ఒకరికి క్యాబినెట్ హోదా దక్కవచ్చని ప్రచారం జరుగుతోంది. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బీజేపీలో చేరిన ఏడుగురు రాజ్యసభ ఎంపీల్లో ఒకరిద్దరికి కూడా కేబినెట్ చోటు దక్కే సూచనలున్నాయి. అయితే, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద వారిపై అనర్హత వేటువేయాలని ఆయా పార్టీలు కోరుతున్నందున లోక్‌సభ స్పీకర్ తీసుకునే నిర్ణయంపై వారి మంత్రి పదవులు ఆధారపడి ఉంటాయి. అలాగే కొందరు మంత్రుల శాఖలు మారే అవకాశం ఉందని తెలుస్తోంది. 'నీట్' పేపర్ లీక్, జదీూజు డిజిటల్ మార్కింగ్ విధానంలో అక్రమాల ఆరోపణల నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఆయనను పూర్తిగా కేబినెట్ నుంచి తప్పిస్తారా లేక వేరే శాఖకు మారుస్తారా అనేది కొన్నిరోజుల్లో తేలే అవకాశముంది. కేంద్ర మంత్రులు హర్దీప్ పురి, దీ.ా.వర్మ పదవీకాలం నవంబర్‌లో ముగియనుండగా వారి విషయంలో అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. కొన్ని నెలల్లో కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ గవర్నర్లు థావర్ చంద్ గెహ్లాట్, మంగుభాయ్ పటేల్, లెఫ్టినెంట్ జనరల్ గురుమీత్ సింగ్ పదవీకాలం ముగియనుంది. దీంతో మంత్రివర్గం నుంచి తప్పుకోనున్న కొందరిని గవర్నర్లుగా నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఇతరులపై నిందలు వేయడానికి బదులుగా ఆత్మపరిశీలన చేసుకోవాలి

పాకిస్థాన్‌లోని కరాచీలో జరిగిన ఉగ్రదాడి వెనుక భారత్ హస్తం ఉందంటూ పాకిస్థాన్ చేసిన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ఇతర దేశాలపై వేలెత్తి చూపే బదులు, పాకిస్థాన్ తన భూభాగంలో పెరిగిపోతున్న ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మీడియా ప్రశ్నలకు స్పందించిన రణధీర్ జైస్వాల్, కరాచీ ఘటనకు సంబంధించి భారత్‌పై పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. వాటిని భారత్ పూర్తిగా తిరస్కరిస్తోందని స్పష్టం చేశారు. ఇతరులపై నిందలు వేయడం కంటే పాకిస్థాన్ తనలో తాను ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. తమ భూభాగంలో ఉన్న ఉగ్రవాద స్థావరాలను నిర్మూలించేందుకు విశ్వసనీయ చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంలో భాగంగా ఉపయోగించే ధోరణిని విడనాడాలని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, శనివారం రాత్రి కరాచీలోని సింధ్ రేంజర్స్ భిట్టాయ్ వింగ్ ప్రధాన కార్యాలయంపై భారీ ఉగ్రదాడి జరిగింది. రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో ఆయుధాలతో వచ్చిన ఉగ్రవాదులు వాహనాన్ని ప్రధాన గేటుకు ఢీకొట్టి బలవంతంగా లోపలికి ప్రవేశించారు. అనంతరం గ్రెనేడ్లు విసురుతూ కాల్పులకు తెగబడ్డారు. దీంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉగ్రవాదుల దాడికి రేంజర్స్ సిబ్బంది వెంటనే ప్రతిదాడి ప్రారంభించారు. అనంతరం స్పెషల్ సెక్యూరిటీ యూనిట్ (ఎస్ఎస్‌యూ), యాంటీ టెర్రరిస్ట్ ఫోర్స్ (ఏటీఎఫ్)



కమాండోలు రంగంలోకి దిగడంతో సుమారు 90 నిమిషాల పాటు ఎదురుకాల్పులు కొనసాగాయి. ఈ ఆపరేషన్‌లో ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. మరో గాయపడిన ఉగ్రవాదిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. అయితే ఈ దాడిలో సింధ్ రేంజర్స్‌కు చెందిన నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఘటన అనంతరం ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టాయి. కాల్పుల సమయంలో సమీప ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. ప్రజలను ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. ఈ దాడికి నిషేధిత తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ)కి చెందిన జమాత్-ఉల్-అహ్రార్ అనే ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించినట్లు ప్రకటించింది. ఈ సంస్థ ప్రధానంగా పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తూ భద్రతా బలగాలు, ప్రభుత్వ సంస్థలు, పౌరులపై దాడులకు పాల్పడుతోంది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, దుండగులు వాహనంతో గేటును ఢీకొట్టి లోపలికి ప్రవేశించి గ్రెనేడ్లు విసిరినట్లు అధికారులు తెలిపారు. ఆ వెంటనే రేంజర్స్ సిబ్బంది అప్రమత్తమై ఎదురుకాల్పులు జరిపారని సింధ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ జావేద్ ఆలమ్ ఒఢో వెల్లడించారు. ఘటన ప్రారంభంలో భారీ పేలుడు సంభవించినప్పటికీ, అది ఎలా జరిగిందన్న దానిపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఘటనపై సింధ్ ముఖ్యమంత్రి మురాద్ అలీ షా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. దాడిపై సమగ్ర నివేదిక సమర్పించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. రెస్క్యూ 1122 బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఇది కరాచీలో గత అక్టోబర్ 2024 తర్వాత జరిగిన తొలి పెద్ద ఉగ్రదాడిగా అధికారులు చెబుతున్నారు. అంతకుముందు కరాచీ విమానాశ్రయం సమీపంలో జరిగిన ఆత్మాహుతి దాడిలో ఇద్దరు చైనా ఇంజినీర్లు మరణించారు. ఆ దాడికి బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ బాధ్యత వహించింది. ఇక టీటీపీ తరఫున కరాచీలో చివరిసారిగా 2023 ఫిబ్రవరిలో కరాచీ పోలీస్ కార్యాలయంపై దాడి జరిగింది. ఇటీవల పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఈ దాడి జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. అఫ్గానిస్థాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వం టీటీపీ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తోందని పాకిస్థాన్ తరచూ ఆరోపిస్తోంది. మరోవైపు టీటీపీ స్థావరాలపై అఫ్గాన్ భూభాగంలో పాకిస్థాన్ సైన్యం దాడులు కూడా నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో కరాచీ దాడి అనంతరం భారతపై పాకిస్థాన్ ఆరోపణలు చేయగా, వాటిని భారత్ పూర్తిగా తోసిపుచ్చి, ఉగ్రవాద సమస్యను ముందుగా తమ దేశంలోనే పరిష్కరించుకోవాలని స్పష్టమైన సందేశం ఇచ్చింది.

## సౌదీలో ఘోర ప్రమాదం..



సౌదీ అరేబియాలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ప్రభుత్వ రంగ దిగ్గజ చమురు సంస్థ సౌదీ అరామ్కోకు చెందిన హెలికాప్టర్ కుప్పకూలడంతో అందులో ప్రయాణిస్తున్న 14 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా సౌదీ జాతీయులేనని సౌదీ ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. సౌదీ తూర్పు తీరంలోని రస్ తనూరా ప్రాంతంలో ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఇంధన మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు ధ్రువీకరించినట్లు సౌదీ ప్రెస్ ఏజెన్సీ తన కథనంలో పేర్కొంది. ప్రమాదంపై సౌదీ ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. అయితే, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై సౌదీ అరామ్కో సంస్థ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. రస్ తనూరా ప్రాంతం సౌదీ ఇంధన రంగానికి అత్యంత కీలకం. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతి టెర్మినల్స్‌లో ఒకటి ఇక్కడే ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా దాదాపు నాలుగు నెలల పాటు నిలిచిపోయిన కార్యకలాపాలు శుక్రవారమే ఇక్కడ తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజా ప్రమాదం జరగడం గమనార్హం. మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ ప్రగాఢ సంతాపం తెలియజేసింది. దర్యాప్తు పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## మళ్లీ భగ్గుమన్న పశ్చిమాసియా..



పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. కువైట్, బహ్రెయిన్‌లలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. కువైట్‌లోని అలీ అల్ సేలం ఎయిర్‌బేస్, బహ్రెయిన్‌లోని పోర్ట్ సల్మాన్‌లో ఉన్న అమెరికా ఫిఫ్త్ ఫ్లీట్‌పై ఈ దాడులు జరిగినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ధృవీకరించింది. ఒక రోజు క్రితం అమెరికా తమ భూభాగంలోని ఐదు ప్రాంతాలపై దాడులు జరిపిందని, దానికి ప్రతీకారంగానే ఈ చర్యలు తీసుకున్నామని ఇరాన్ స్పష్టం చేసింది. హోర్ముజ్ జలసంధి సమీపంలో చమురు ట్యాంకర్‌పై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడటంతో అమెరికా ప్రతీకార చర్యలు ప్రారంభించింది. ఈ దాడులు, ప్రతిదాడుల పరంపరతో ఇరు దేశాల మధ్య జూన్ 17న కుదిరిన 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిగా నీరుగారిపోయింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. కానీ, తాజా పరిణామాలతో శాంతి ప్రయత్నాలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ దాడులను కువైట్, బహ్రెయిన్ తీవ్రంగా ఖండించాయి. తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశాయి. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్వరంతో స్పందించారు. ఇరాన్ కనుక ఒప్పందాలను ఉల్లంఘిస్తూ దాడులకు పాల్పడితే, ఆ దేశం "ఇకపై ఉనికిలో ఉండదు" అని తీవ్రంగా హెచ్చరించారు. ఇరాన్ విదేశాంగ శాఖ మాత్రం అమెరికాయే ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటామని తేల్చి చెప్పింది. ఖతార్, యూఏఈ, జోర్డాన్ వంటి దేశాలు ఇరుపక్షాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశాయి. ఈ దాడుల్లో అమెరికా సిబ్బందికి ఎలాంటి నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే, బహ్రెయిన్‌లో ఓ నివాస భవనం దెబ్బతినడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ముంబై మొహర్రం ఊరేగింపులో భారీ కుట్ర భగ్నం...



ముంబై మహానగరంలో జరగాల్సిన ఓ పెను విషాదాన్ని పోలీసులు తమ అప్రమత్తతతో నివారించారు. మొహర్రం ఊరేగింపును లక్ష్యంగా చేసుకుని, వేలాది మంది ప్రాణాలు తీసేందుకు పన్నిన భారీ కుట్రను భగ్నం చేశారు. నొప్పి నివారణ (పెయిన్ కిల్లర్) మాత్రల నెపంతో ఎలుకల మందు నింపిన క్యాప్సూల్స్‌ను పంపిణీ చేస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి, దాదాపు 15,000 విషపు క్యాప్సూల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన ముంబైలో తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, శుక్రవారం రాత్రి ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో మొహర్రం ఊరేగింపు ప్రశాంతంగా సాగుతోంది. ఈ క్రమంలో పుణెకు చెందిన ఫయాజ్ ప్రేమ్‌జీ (39) అనే పెయింట్ వ్యాపారి, ఊరేగింపులో పాల్గొంటున్న వారికి కొన్ని క్యాప్సూల్స్ పంపిణీ చేయడం ప్రారంభించాడు. అవి నొప్పి నివారణ మందులని నమ్మబలికాడు. అయితే, అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా దిగ్భ్రాంతికరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు పంపిణీ చేస్తున్నవి సాధారణ మాత్రలు కావని, వాటిలో జింక్ ఫాస్ఫైడ్ అనే తీవ్రమైన విషపూరిత ఎలుకల మందు నింపి ఉందని గుర్తించారు. అతని వద్ద నుంచి సుమారు 14,900 విషపూరిత క్యాప్సూల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తన క్రూరమైన పథకాన్ని అంగీకరించాడు. "నేను కనీసం 15,000 మందిని చంపాలనుకున్నాను" అని చెప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ దారుణం కోసం నిందితుడు గత 15 రోజులుగా ముంబైలోనే ఉంటూ పథక రచన చేసినట్లు తేలింది. ఆన్‌లైన్ ద్వారా 50 కిలోల జింక్ ఫాస్ఫైడ్, 30,000 ఖాళీ క్యాప్సూల్స్‌ను కొనుగోలు చేసి, వాటిలో విషాన్ని నింపినట్లు గుర్తించారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో, నిందితుడు ఇచ్చిన క్యాప్సూల్ తీసుకున్న సల్మాన్ అనే వ్యక్తి వాంతులు, కడుపు నొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఈ ఘటనకు, నిందితుడికి మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తించి అతడిని అరెస్ట్ చేశారు. పోలీసుల సత్వర స్పందనతో భారీ ప్రాణనష్టం తప్పిందని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సెంట్రల్ జోన్-×) జయంత్ మీనా తెలిపారు. ఈ ఘటనలో స్వల్ప అస్వస్థతకు గురైన మరికొందరికి చికిత్స అందించగా, ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పారు. బైకుల్లా పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడికి ఏవైనా ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయా, అతని విదేశీ ప్రయాణాల వివరాలు, ఈ కుట్ర వెనుక ఇంకెవరైనా ఉన్నారా అనే కోణంలో లోతుగా విచారణ జరుపుతున్నారు. మొహర్రం ఊరేగింపుల సందర్భంగా భారీ జనసందోహం ఉంటుందన్న ఉద్దేశంతోనే నిందితుడు ఈ దాడికి ప్రణాళిక రచించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనతో నగరంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# ప్రభుత్వ బడుల్లో స్మార్ట్ కిచెన్లు

-మొదటిపేజీ తరువాయి

విమర్శించడం తగదని ఆయన పేర్కొన్నారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం అందుతుండగా, వేలాది మంది మహిళలు, పేదలకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తున్నాయని చెప్పారు.

**కడపలో పైలట్ ప్రాజెక్టు విజయవంతం**

వైఎస్సార్ కడప జిల్లాలో ఐదు స్మార్ట్ కిచెన్లను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించినట్లు లోకేశ్ తెలిపారు. ఈ కిచెన్ల పరిధిలో ఇప్పటికే పనిచేస్తున్న 233 మంది కుక్-కమ్-హెల్పర్లు యథావిధిగా తమ విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగుల ఉపాధికి ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేశారు.

**కొత్త కిచెన్లతో మరిన్ని ఉద్యోగాలు**

జిల్లాలో మరో 33 స్మార్ట్ కిచెన్లను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి లోకేశ్? వెల్లడించారు. వీటి ద్వారా ప్రస్తుతం ఉన్న ఉద్యోగాలతో పాటు అదనంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు 38 మంది హెడ్ కుక్స్, 22 మంది అసిస్టెంట్ కుక్స్, 256 మంది హెల్పర్లు, సుమారు 76 మంది డ్రైవర్లకు కొత్తగా ఉద్యోగాలు లభించనున్నాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ కిచెన్ల విస్తరణతో వేలాది మందికి ఉపాధి కల్పించే అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.



**వేతనాలపై ఆరోపణలు నిరాధారం**

స్మార్ట్ కిచెన్ల నిర్వహణలో పనిచేస్తున్న కుక్-కమ్-హెల్పర్లకు వేతనాలు చెల్లించలేదన్న ఆరోపణలను కూడా లోకేశ్ ఖండించారు. వైఎస్సార్ కడప జిల్లాలో పనిచేస్తున్న మొత్తం 3,450 మంది కుక్-కమ్-హెల్పర్లకు 2026 ఏప్రిల్ నెల వరకు గౌరవ వేతనాలు పూర్తిగా చెల్లించినట్లు తెలిపారు. మే నెలలో పాఠశాలలకు వేసవి సెలవులు ఉండటంతో ఆ నెలకు గౌరవ వేతనాల చెల్లింపు ఉండదని స్పష్టం చేశారు. జూన్ నెల ఇంకా పూర్తికాకముందే బకాయిలపై ఆరోపణలు చేయడం వాస్తవాలకు విరుద్ధమని అన్నారు. జగన్ ఎవరి బకాయిలు గురించి ఫేక్ ఆరోపణలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం లక్ష్యం**

స్మార్ట్ కిచెన్ల ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మరింత పరిశుభ్రమైన, నాణ్యమైన, ప్రమాణాలకు అనుగుణమైన మధ్యాహ్న భోజనం అందించడమేనని మంత్రి వివరించారు. ఆధునిక వంటశాలల ద్వారా ఆహార నాణ్యత మెరుగుపడటం ఉంటుందని చెప్పారు. దీంతో విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా వారి విద్యాభ్యాసంపై కూడా సానుకూల ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు.

**జగన్‌పై లోకేశ్ ప్రశ్నలు**

పేద పిల్లలకు మంచి ఆహారం అందించడం, మహిళలకు ఉపాధి కల్పించడం కూడా సహించలేకపోతే ఎలా అని మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను లోకేశ్ ప్రశ్నించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై తప్పుడు ఆరోపణలు చేయకుండా, వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం సరికాదని ఆయన అన్నారు.

# ఎట్టకేలకు వై. శ్రీలక్ష్మికి ప్రభుత్వం పోస్టింగ్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ బ్యూరోక్రసీలో వివాదాస్పద అధికారిణిగా గుర్తింపు పొందిన 1988 బ్యాచ్ సీనియర్ ఐఏఎస్ వై. శ్రీలక్ష్మికి ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎలాంటి బాధ్యతలు లేకుండా వెయిటింగ్ లో ఉన్న ఆమెను.. హఠాత్తుగా రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమిస్తూ చంద్రబాబు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ ఆకస్మిక నిర్ణయం వెనుక ఎలాంటి రాజకీయ ప్రాధాన్యతలు లేవని, కేవలం మానవతా దృక్పథంతో ఆమెకు గౌరవప్రదమైన వీడ్కోలు పలికేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందనే పచ్చి నిజం బ్యూరోక్రాటిక్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. అధికారిక నిబంధనల ప్రకారం.. వై. శ్రీలక్ష్మి ఈ జూన్ 30వ తేదీతో తన సుదీర్ఘ ఐఏఎస్ సర్వీసు నుండి రిటైర్ కానున్నారు. అంటే ఆమె పదవీ కాలం ముగియడానికి కేవలం మరో నాలుగు రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఒకవేళ ఎలాంటి పోస్టింగ్ లేకుండా వెయిటింగ్‌లోనో లేదా లూప్ లైన్ పరిధిలోనే రిటైర్ అయితే, ఆ ప్రభావం ఆమె రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై, పెన్షన్ నిబంధనలపై పడే అవకాశం ఉంది. ఒక సీనియర్ మహిళా అధికారిణిగా ఆమె సుదీర్ఘ కెరీర్ ముగింపు దశలో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, సర్వీసులో ఉంటూ గౌరవప్రదంగా ఉద్యోగ విరమణ పొందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కెరీర్ ప్రారంభించిన వై. శ్రీలక్ష్మి.. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ కేడర్‌కు కేటాయించారు. అయితే, ఏపీలో జగన్ అధికారంలోకి వచ్చాక.. ఏపీకి వచ్చేందుకు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. క్యాట్ ఆదేశాల ద్వారా తెలంగాణ నుండి ఏపీ కేడర్‌లోకి బదిలీ చేయించుకున్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఆమెకు విపరీతమైన ప్రాధాన్యత దక్కింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఆమె సచివాలయంలో చక్రం తిప్పారు. జగన్ హయాంలోనే ఆమెకు వరుస ప్రమోషన్లు లభించి బ్యూరోక్రసీలో టాప్ పొజిషన్‌కు చేరుకున్నారు. ఐఏఎస్ వై. శ్రీలక్ష్మి సుదీర్ఘ కెరీర్ ఎంత వైభవంగా సాగిందో.. దానికి రెట్టింపు స్థాయిలో పెను వివాదాలు, లీగల్ ఇబ్బందులు ఆమెను చుట్టుముట్టాయి. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జరిగిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీ అక్రమ మైనింగ్ కేసులో ఆమె తీవ్ర చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. నాటి మైనింగ్ శాఖ కార్యదర్శిగా ఉన్న శ్రీలక్ష్మి నిబంధనలకు విరుద్ధంగా గాలి జనార్దన్ రెడ్డికి అనుకూలంగా జీవోలు ఇచ్చారనే ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను అరెస్ట్ చేసింది. ఈ కేసుల వల్ల ఆమె ఐఏఎస్ సర్వీసు నుండి సస్పెండ్ అవ్వడమే కాకుండా, చంచల్‌గూడ జైల్లో సుదీర్ఘ కాలం రిమాండ్ ఖైదీగా జైలు శిక్షను కూడా అనుభవించాల్సి వచ్చింది. జగన్ అక్రమాస్తుల కేసుల్లో సైతం ఆమె పేరు ప్రముఖంగా వినపడింది. ఆమెపై ఇప్పటికీ పలు కోర్టు కేసులు, తీవ్రమైన అవినీతి ఆరోపణలు నడుస్తున్నప్పటికీ.. వాటన్నింటినీ పక్కనబెట్టి, రిటైర్మెంట్‌కు కేవలం నాలుగు రోజుల ముందు ప్రభుత్వం ఆమె సీనియారిటీని గౌరవించింది. సచివాలయంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన, అధికారుల బదిలీలను చూసే జీఏడీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బాధ్యతలను అప్పగించడం ద్వారా ఆమె ఐఏఎస్ కెరీర్‌కు ఒక సాఫీ ముగింపును ఇచ్చే ప్రయత్నం చంద్రబాబు సర్కార్ చేసింది.

# విధేయత ... అనిశ్చితా...

**విజయవాడ :** వైసీపీలో మాత్రం జగన్ మాటకు ఎదురుండదు. ఆయన దృష్టిలో పడితే మంత్రి పదవి గ్యారంటీ. అందుకే వైసీపీ నేతలు యాక్టివ్ గా ఉంటారు. మిగిలిన పార్టీలలోఅలా ఉండదు. ఎవరికి చివరి నిమిషంలో మంత్రి పదవి దక్కుతుందన్నది ఎవరికీ తెలియదు. కానీ జగన్ విషయంలో అలా కాదు. తాను డిసైడ్ అయితే ఇక జగన్ ను ఇన్ ఫ్యూయెన్స్ చేసే మరొకరు పార్టీలో లేకపోవడంతో ఎక్కువ మంది నేతలు జగన్ దృష్టిలో పడతారు. అందుకే పదకొండు సీట్లకు పరిమితమయినా వైసీపీ మంచి ఊపు మీద ఉండటానికి ఇదే కారణం. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే తమకు ప్రాధాన్యత దక్కుతుందని భావిస్తారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పేర్ని నాని లాంటి వారు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. అలాగని అంబటి రాంబాబు, పేర్ని నానిలు కేవలం పదవుల కోసమే చేసే వారు మాత్రం కాదు. జగన్ అంటే వారికి పిచ్చ అభిమానం. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి ఇద్దరూ కాంగ్రెస్ లోనే ఉన్నారు. తర్వాత జగన్ పార్టీలో చేరారు. పార్టీ ఓడినా, గెలిచినా వీరు మాత్రం జగన్ మాట జవదాటరు. పార్టీని వదిలి వెళ్లాలన్న ఆలోచన చేయరు. జగన్ కోసం వీళు 2024 ఎన్నికల ఫలితాల తర్వాత నుంచి మాత్రం ఎఫెన్స్ గానే ఉన్నారు. ఎన్ని కేసులు నమోదయినా వెనక్కుతగ్గరన్న పేరుంది. జగన్ పట్ల విధేయతగా ఉండటంతో పాటు జగన్ పై ఎవరు విమర్శించినా వెంటనే మీడియా ముందుకు వచ్చి నాలుగు దులిపి వెళతారు. ఇద్దరూ కాపు సామాజికవర్గం నేతలయినప్పటికీ ఏనాడూ జగన్ పార్టీ నుంచి బయటకు వెళ్లాలన్న ఆలోచన కూడా చేయరు. అంతేకాదు తమ సొంత సామాజివకర్గమే అయినా పవన్ కల్యాణ్ పై విమర్శలకు వెనుకాడరు. జగన్ మోహన్ రెడ్డి రాజకీయాల్లో ఒక విషయం మాత్రం ఒప్పుకోవాలి. ఆయన తన నాయకులకు, ప్రతినిధులకు ఇచ్చే బాధ్యత చాలా క్లియర్ గా ఉంటుంది. ఎవరు ఏం మాట్లాడాలి, ఏం చేయాలి అన్న దానిపై సందిగ్ధత ఉండదు. జగన్ కోసమే నిలబడటమే తెలుసు తప్ప.. సొంత సామాజికవర్గం దూరమవుతుందన్న ఆలోచన కూడా చేయరు. అయితే వీళ్లిద్దరూ వైసీపీ అధికారంలోకి వస్తే మంత్రి పదవులు తమకు వస్తాయని ఆశించి మాత్రం విమర్శలు చేయరు. వీళ్లిద్దరూ జగన్ కు అత్యంత నమ్మకమైన నేతలు. జగన్ పై ఈగవాలినా ఊరుకునే రకం కాదు. అందుకే వైసీపీలో వీరిద్దరికీ ప్రత్యేకమైన స్థానం ఉందని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

**పార్టీకి గుడ్ బై కొట్టనున్న ఆ ముగ్గురు**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి చాలామంది ఎమ్మెల్యేలు తెలుగుదేశం కూటమి వైపు చూస్తున్నట్లు ప్రచారంలో ఉంది. అయితే ఈ జాబితాలో ఓ ముగ్గురు ఇప్పుడు తాజాగా చేరారు. ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీకి టచ్లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నారా లోకేష్ తో మాట్లాడినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కూడా చర్చకు దారితీస్తోంది. అసలు టిడిపికి టచ్ లోకి ఎవరు వచ్చారు. టిడిపి వారిని తీసుకుంటుందా? అనే అనుమానాలు కూడా ఉన్నాయి. కానీ ఏదో జరుగుతోందన్న అనుమానాలు మాత్రం బలపడుతున్నాయి. ఒకరిద్దరూ టిడిపి ఎమ్మెల్యేల విషయంలో వివాదాలు నడుస్తున్నాయి. స్థానిక పరిస్థితుల దృష్ట్యా వారు లైన్ దాటి వ్యవహరిస్తున్నారు. అటువంటి వివాదాస్పద ఎమ్మెల్యేలకు వైసీపీ టచ్ లోకి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. వారు వైసీపీలోకి వెళ్లిన మరుక్షణం.. వైసీపీ నుంచి ఓ ముగ్గురు ఎమ్మెల్యేలను లాగేందుకు ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోందివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 11 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. అందులో రాయలసీమ నుంచి ఏడుగురు ఉన్నారు. ప్రకాశం జిల్లా నుంచి ఓ ఇద్దరు గెలిచారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి మరో ఇద్దరు ఉన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ద్వారకానాథ్ రెడ్డి, బాల నాగిరెడ్డి, టి చంద్రశేఖర్, బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, డాక్టర్ దాసరి సుధా, విశ్వేశ్వర రాజు, మత్స్యలింగం, అమర్నాథ్ రెడ్డి, విరూపాక్ష తదితరులు ఉన్నారు. అయితే ఇందులో రిజర్వుడు నియోజకవర్గాలు ఎమ్మెల్యేలు అధికం. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంతో అసెంబ్లీకి హాజరు కావడం లేదు జగన్మోహన్ రెడ్డి. అయితే ఇందులో మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు ఈ నిర్ణయంతో విభేదిస్తున్నారు. వారంతా అసెంబ్లీకి వెళ్లాలని ఎక్కువగా కోరుకుంటున్నారు. కానీ ఆ కోరిక తీరడం లేదు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుంజుకునే పరిస్థితులు కనిపించడం లేదు. కూటమి దూకుడుగా వ్యవహరిస్తోంది. కేంద్ర ప్రభుత్వ సహకారం అందుతుంది. ఈ పరిస్థితుల్లో వైసీపీలో ఉండడం కంటే కూటమిలో చేరడం ఉత్తమం అన్న నిర్ణయానికి వచ్చిన వారు ఉన్నారు. ప్రధానంగా ఓ ముగ్గురు వైసీపీ ఎమ్మెల్యేలు కూటమితో పాటు మంత్రి నారా లోకేష్ కు టచ్ లోకి వెళ్లినట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. టిడిపిలో లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ ఎమ్మెల్యే పార్టీపై అసంతృప్తిగా ఉన్నారు. వైసిపి కి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన ఓ నేత సైతం అక్కడి ఎంపీ తో తీవ్రంగా విభేదిస్తున్నారు. ఆయన సైతం వైసీపీకి దగ్గరవుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే ఆ ఎమ్మెల్యేలు కీలక నిర్ణయం తీసుకుంటే మాత్రం వైసీపీ నుంచి ఓ ముగ్గురు ఎమ్మెల్యేలు.. కూటమి వైపు రావడం ఖాయం అన్న ప్రచారం నడుస్తోంది. అదే జరిగితే ఒక సంచలనమే.



## తోతాపురి మామిడి రైతులను ఆదుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

కుటుంబాలకు జీవనాధారంగా ఉందన్నారు. ప్రస్తుత సీజన్‌లో పెట్టుబడి వ్యయం పెరగడం, మార్కెట్ ధరలు కుప్పకూలడంతో మామిడి రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని 7.03 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి కొనుగోళ్లకు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం అమలు చేస్తున్నట్టు సీఎం చంద్రబాబు లేఖలో వెల్లడించారు. కిలోకు అదనంగా రూ.4 చొప్పున మామిడి రైతులకు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం కింద కేంద్రం మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు జరిగే ఈ కొనుగోళ్లకు కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీంను అమలు చేసేలా చూడాలని చంద్రబాబు కోరారు.

## సంతానం భారం కాదు, సంపద

-మొదటిపేజీ తరువాయి

తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. పిల్లలను ఎత్తుకుని చంద్రబాబు కొంతసేపు ఆడించారు. వారి ఆరోగ్య పరిస్థితి, వ్యాక్సినేషన్ వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల టీకాలను నిర్ణీత సమయానికి తప్పనిసరిగా వేయించాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారుల తల్లిదండ్రులుతో సీఎం మాట్లాడారు. పిల్లల పెంపకం భారంగా ఉంటుందా అని అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగానికి, ఉపాధికి వెళ్తున్న మహిళలు పిల్లల పెంపకంలో ఎలా సమన్వయం చేసుకుంటున్నారని అడిగారు.

ఇంట్లో భర్త, మగవాళ్లు కూడా పిల్లల పెంపకంలో బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. చిన్నారుల్ని కని, పెంచడం, వారి అలనాపాలనా చూసుకోవడం తల్లికి మాత్రమే పరిమితం చేయకూడదని తెలిపారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉంటే పిల్లల పెంపకంలో భాగస్వాములు అయ్యేవారని గుర్తుచేశారు. వారిని విలువలతో పెంచడంలో నాడు అమ్మమ్మలు, తాతయ్యలు, ఇతర కుటుంబ సభ్యులు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించేవారని గుర్తుచేశారు.

ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చాలా బలమైనదని అలాంటి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ రావాలని చంద్రబాబు తెలిపారు. సంతానాన్ని సమస్యగా, భారంగా చూసే విధానం పోవాలని చెప్పారు. సంతానం అంటే సంపద అనే పరిస్థితి వస్తోందని వెల్లడించారు. అందుకే ఇద్దరు అంత కంటే ఎక్కువ మంది పిల్లలు ఉండేలా ప్రభుత్వ పరంగా కూడా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ విషయంలో ముందుగా తల్లిదండ్రులకు అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడతున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

## జనసంద్రమైన స్వర్ణాల చెరువు

నెల్లూరు స్వర్ణాల చెరువు మూడోరోజూ భక్త జనసంద్రంగా మారింది. కీలక ఘటమైన గంధమహోత్సవం శనివారం అర్ధరాత్రి జరగ్గా జనం పెద్దఎత్తున తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో దర్గాకు వచ్చే దారులన్నీ రద్దీగా మారాయి. ఇవాళ సెలవు దినం కావడంతో బారాషాహీదుల దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఉద్యోగం, సంతానం, వివాహం రొట్టెలకు డిమాండ్ ఏర్పడింది. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశాయి. నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండగకు పలువురు ఎమ్మెల్యేలు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలో బారాషాహీదులను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం తన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఎమ్మెల్యే కావాలని కోరుతూ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దంపతులు రొట్టె వదిలారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ మరో రొట్టె పట్టుకున్నారు. 2029లో తన తమ్ముడు గిరిధర్ రెడ్డి ఎమ్మెల్యే కావాలని కోరుతూ రొట్టె వదిలినట్లు ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి తెలిపారు. బారాషహిద్ దర్గా వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కొనియాడారు.

కోర్కెలు నెరవేరాలని

సంతానం కోసం, ఉన్నత చదువులు, గృహం కోసం ఇలా తమ కోర్కెలు నెరవేరాలని భక్తులు స్వర్ణాల చెరువు దగ్గరికి వస్తారు. చెరువులో స్నానం చేసి తమ కోరికలు తీర్చమని దేవుళ్లని వేడుకుంటారు. మరోవైపు కోరిక తీరిన వారు అందుకు గుర్తుగా రొట్టెలు తెచ్చి పంచిపెడతారు. ఆ రొట్టె అందుకున్న వారు తిరిగి తమ కోర్కెలు నెరవేరాక మళ్లీ రొట్టెలను పంచుతారు. ఈ ఆచారం చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది.

రొట్టె తీసుకోవడం ఆనవాయితీ : సంపద కావాలనుకునే వారికి ఒక రొట్టె, చదువు, ఉద్యోగం, సొంత ఇల్లు, ఆరోగ్యం, వివాహం, ఇలా ఎవరి కోరికలకనుగుణంగా వారు ఇక్కడ రొట్టె తీసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఒక ఏడాది ఇక్కడకు వచ్చి రొట్టె తీసుకొని కోరిక తీరిన తర్వాత కచ్చితంగా వచ్చి మళ్లీ రొట్టె విడిచి వెళ్లాలన్నది ఆచారం. అదేవిధంగా బారాషహీద్‌లకు గలేఫ్‌లు, పూల చద్దర్లు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు.

దర్గా పరిసర ప్రాంతాలు, ఘాట్లలో, పార్కింగ్ ప్రదేశాల్లో శానిటేషన్?కు అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బారికేడ్లు ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు కంట్రోల్ రూమ్?ను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పార్కింగ్ ప్రదేశాలు సులువుగా గుర్తించే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. స్వర్ణాల చెరువులో సోమశిల నుంచి నీటిని పెంచారు. రోజుకు మూడు సార్లు బ్లీచింగ్, నీటిలో క్లోరినేషన్ చేస్తున్నారు. 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా స్పెషలిస్ట్ డాక్టర్లతో కూడిన వైద్య బృందాలు, 108 అంబులెన్స్?లను అందుబాటులో ఉంచారు. నెల్లూరు రైల్వేస్టేషన్, బస్?స్టేషన్?ల నుంచి స్వర్ణాల చెరువుకు వచ్చేందుకు బస్ ?సర్వీసులను నడుపుతున్నారు.

జల్లు స్నానాలకు ప్రత్యేక ఏర్పాట్లు : రొట్టెల పండుగకు వచ్చే భక్తులు జిల్లాలోని కసుమూరు, ఏఎస్ పేట దర్గాలను సందర్శించే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో శానిటేషన్, త్రాగునీటి సౌకర్యం కల్పించారు. రొట్టెల పండుగకు వచ్చే మహిళలు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పరిశుభ్ర వాతావరణంలో స్నానాలకు టెంట్?లు ఏర్పాటు చేశారు. జల్లు స్నానాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వచ్ఛ మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు.

## భీమిలి నుంచి తేజస్విని

**విశాఖపట్టణం :** భీమిలీ నియోజకవర్గం విశాఖలో అతి ముఖ్యమైన సీటు. భీమిలీ స్వీట్ సీట్ అని కూడా అంటారు. టీడీపీకి కంచుకోట భీమిలీ. అత్యధిక సార్లు టీడీపీ అభ్యర్థులే గెలిచారు. ఇక ఇటీవల కాలంలో చూస్తే భీమిలీ ప్రాంతం అంతా మరో జూబ్లీ హిల్స్ గా మారిపోతోంది. అనేక ఐటీ పరిశ్రమలు రిసార్టులు హ్పాటెల్స్ వస్తున్నాయి. భీమిలీ నియోజకవర్గంలోనే అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్ కూడా ఏర్పాటు అయింది. ఇన్ఫోసిస్ సహా కీలకమైన ఐటీ కంపెనీలు వస్తున్నాయి. దాంతో భీమిలీ మీద అందరికీ మోజు అయితే పెరిగిపోతోంది. భీమిలీ నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా ఎవరికి వారుగా ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేసుకుంటున్నారు అని కూటమిలో వినిపిస్తోంది. జనసేన అయితే వచ్చే ఎన్నికల్లో భీమిలీ నుంచి పోటీకి సిద్ధం అని ప్రచారం జరుగుతోంది. మరో వైపు చూస్తే మాజీ మంత్రి భీమిలీ నుంచి రెండు సార్లు గెలిచిన మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ జనసేనలో చేరి భీమిలీ నుంచి పోటీ చేస్తారు అని కూడా అంటున్నారు. ఇక సిట్టింగ్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా తన రాజకీయ వారసుడిని భీమిలీ నుంచి 2029 ఎన్నికల్లో పోటీకి దించాలని చూస్తున్నారు అని కూడా అంటున్నారు. ఈ నేపథ్యంలో సడెన్ గా ఒక గాసిప్ అయితే గట్టిగా వినిపిస్తోంది. అదేంటి అంటే విశాఖ ఎంపీ శ్రీ భరత్ సతీమణి సినీ నటుడు హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య చిన్న కుమార్తె తేజస్విని భీమిలీ నుంచి 2029 ఎన్నికల బరిలో దిగుతుందని ఆ గాసిప్ సారాంశం. ఇది సాధ్యపడుతుందా అంటే ఎందుకు కాదని అనేవారు ఉన్నారు. భరత్ ఎంపీగా ఉన్నారు. ఆయన 2024లో బంపర్ మెజారిటీతో గెలిచారు. వచ్చే ఎన్నికల్లో ఆయన మళ్లీ ఎంపీగా పోటీ చేస్తారు అని అంటున్నారు. దాంతో తన ఎంపీ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే భీమిలీ నుంచి సతీమణిని పోటీ చేయించాలని శ్రీ భరత్ అనుకోవడంలో తప్పు లేదని అనే వారూ ఉన్నారు. భీమిలీ నుంచి ఎవరు టీడీపీ నుంచి పోటీ చేసినా గ్యారంటీగా విక్టరీ ఉంటుందని అంతా చెబుతారు. అదే నిజం కూడా. ఇక ఏకంగా బాలయ్య కుమార్తె పోటీ చేయాలనుకుంటే భీమిలీ సీటు టీడీపీ వశం అని కళ్ళు మూసుకునే చెప్పాల్సి ఉంటుందని అంటున్నారు. ఇంతకీ తేజస్వినికి రాజకీయాల మీద ఇంట్రెస్ట్ ఉందా లేదా అన్నది చూడాల్సి ఉందని అంటున్నారు. ఇక్కడ కొసమెరుపు ఏంటి అంటే 1994 ఎన్నికల సందర్భంగా అన్న నందమూరి తారక రామారావు భీమిలీ నుంచి పోటీ చేయాలని అనుకున్నారని ప్రచారంలో ఉంది. చివరి నిముషంలో ఆయన టెక్కలికి వెళ్ళారు. ఇక 2019 ఎన్నికల సమయంలో

# గౌరీదేవిపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పల్స్ పోలియో

పోలియో రహిత సమాజమే ధ్యేయం.. చిన్నారులకు రెండు చుక్కలే రక్ష!

స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎటపాక వైస్ ఎంపీపీ

దేశ భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దొంతు మంగేశ్వరరావు పిలుపు





**ఎటపాక, జూన్ 28 (ప్రజాజ్యోతి):** ఐదేళ్లలోపు పిల్లలందరికీ విధిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు గౌరీదేవిపేట అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... "చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో తప్పనిసరి. దేశ భవిష్యత్తు అయిన చిన్నారుల ఆరోగ్యకరమైన జీవనం కోసం పోలియో చుక్కలు వేయించడం మనందరి సామాజిక బాధ్యత. పోలియో రహిత భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి." అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము, మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు, ఉప సర్పంచ్ నరసింహారావు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డా.శ్రీదేవి, చంద్రు రాజా పాల్గొన్నారు. అలాగే తెలుగు యువత నాయకులు ములకలపల్లి సాయికుమార్, తుంగల సిద్ధు, ములకలపల్లి నితిన్, ములకలపల్లి సతీష్, ములకలపల్లి బాబురావు, ములకలపల్లి చందు, ములకలపల్లి, చింత సందీప్, చింత సాయి, చింత సుధీర్, చింత రాఖీ, గూడూరి మహేష్, సూదిపాక ప్రశాంత్, సూదిపాక వెంకన్న, సూదిపాక శేషు, దారా భరత్, కాటిబోయిన మోహన్ రావు, ఎస్కే నజీర్, తుంగల జగదీశ్, అమరవరపు పండుతో పాటు సచివాలయ సిబ్బంది, హాస్పిటల్స్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం..

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

- మాజీ సర్పంచ్ మడకం నాగమణి"



**కూనవరం, జూన్ 28:** ప్రజా జ్యోతి పోలియో నిర్మూలన లక్ష్యంగా నిర్వహించిన జాతీయ పోలియో చుక్కల కార్యక్రమంలో పెద్దార్కూరు మాజీ సర్పంచ్ మడకం నాగమణి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధి నుంచి చిన్నారులను శాశ్వతంగా రక్షించాలంటే ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సేవలను ఆమె అభినందించారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జి, జోగయ్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమానికి సహకరించారు. "రెండు చుక్కలే... చిన్నారుల ఆరోగ్యానికి జీవితకాల రక్షణ" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

## గుండెపోటుతో పోస్టల్ ఉద్యోగి మృతి



**దువ్వూరు,జూన్ 28 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన వరి కూటి సుదర్శన్ రెడ్డి (37) పోస్టల్ ఉద్యోగి గుండెపోటుతో మృతి చెం దారు. ఆదివారం ఉదయం 6.30 గంటలకు వాకింగ్ కు వెళ్లి తిరిగి వస్తుండగా భీమునిపాడు దారిలో ఒకసారి కుప్పకూలి పోయారు అని గ్రామస్తులు తెలిపారు. వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని తెలిపారు. చిన్న వయసులో గుండెపోటు తో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు చోటు చేసుకున్నాయి. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇతను కేంద్ర ప్రభుత్వం సంస్థ పోస్టల్ డిపార్ట్మెంట్ శాఖలో కడపలో ఉద్యోగం చేస్తూన్నట్లు సమాచారం.

## మొహర్రం వేడుకల్లో అన్నదాన కార్యక్రమం





**దువ్వూరు,జూన్ 28 ( ప్రజా జ్యోతి )** మొహర్రం పండుగ సందర్భంగా దువ్వూరు మం డల కేంద్రంలోని బాదుల్ల స్వామి పీర్ల చావిడి వద్ద ఆది వారం అన్నదానం కార్యక్ర్మం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పె ద్ద ఎత్తున్న స్వామి భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో ఆదివారం మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## మెలియాపుట్టి మండల కేంద్రంలో జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా పోలియో నిర్మూలనకు మరో అడుగు

**మెలియాపుట్టి (ప్రతినిధి)పి రవికుమార్ రెడ్డి ప్రజా జ్యోతి జూన్ 28 :** జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా మెలియాపుట్టి మండల కేంద్రంలో ఎంపీపీ పాఠశాల వద్ద ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక వై ఎస్ ఆర్ సి పి మండల పార్టీ అధ్యక్షులు పోలాకి జై ముని రావు అలాగే వై ఎస్ ఆర్ సి పి మండల యూత్ అధ్యక్షుడు మరియు మండల బూత్ అధ్యక్షుడు పరపటి రవికుమార్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. పోలియో రహిత సమాజానికి నిర్మాణానికి ప్రతి కుటుంబం సహకరించాలని పిలుపునిచ్చారు. సంబంధిత శాఖ అధికారు



లు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు తీసుకోకుండా మిగిలిపోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు వై ఎస్ ఆర్ సి పి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది గ్రామ పెద్దలు తల్లిదండ్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహణ చురుగ్గా పాల్గొన్న జనసేన శ్రేణులు

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు(ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు లో ఆదివారం నాడు పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పట్టణంలో ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉదయం 7 గంటలకే ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం వరకు నిరంతరాయంగా కొనసాగింది. తల్లిదండ్రులు ఉదయాన్నే తమ పిల్లలను పోలియో కేంద్రాలకు తీసుకొచ్చి చుక్కల మందు వేయించారు. గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు నేతృత్వంలో పార్టీ ముఖ్య నాయకులు, వార్డు ఇంచార్జ్లు పట్టణంలోని పలు పోలియో కేంద్రాలను స్వయంగా సందర్శించారు. అక్కడ అందుతున్న సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో కలిసి నాయకులు స్వయంగా చిన్నారులకు దగ్గరుండి పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా మామిడాల సూరిబాబు మాట్లాడుతూ.. "భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా కొనసాగించడంలో ప్రతి ఒక్కరి



పాత్ర ఎంతో కీలకం అన్ని ఐదేళ్ల లోపు చిన్నారులు ఉన్న ప్రతి కుటుంబం బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. ఒక్క చైల్డ్ కూడా మిస్ కాకూడదనే లక్ష్యంతో మా జనసేన నాయకులు, వీర మహిళలు వార్డుల్లో తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, ,బస్సా చిట్టిబాబు, బలిరెడ్డి గంగబాబు,కడారి సత్యనారాయణ,వినుకొండ అమ్మాజీ ,బలిరెడ్డి నానిపిడక బాబురావు,అరిపి శీను,ఆకుల లోవరాజు,గండే కిరణ్, అక్కిరెడ్డి శ్రీను,పెద్దిశెట్టి అర్జునపామర్తి, మల్లేశ్వరరావు,వీరితో పాటు స్థానిక వార్డు ఇంచార్జ్లు, జనసైనికులు మరియు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏజెన్సీ లో 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తే ఊరుకోం

1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- ఆదివాసీ గిరిజన సంఘం

**వేలేరుపాడు : 28 జూన్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** వేలేరుపాడు మండల కేంద్రంలో స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం మడకం ఏసుబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తెల్లం రామకృష్ణ,ధర్ముల రమేష్ లు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో 1/70 చట్టం అమల్లో తీవ్ర ఉల్లంఘన జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 1/70 చట్టం అధికారాలను తొలగించాలని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల వైఖరి ఏమిటో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం కింద గిరిజనేతరులకు భూమి క్రయ, విక్రయాలు లీజు నిషేధం విధిస్తున్న సెక్షన్ 3 (1)సిను తొలగించాలని సుప్రీంకోర్టులో 1700 మంది గిరజనేతరులు కేసు దాఖలు



చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. చట్టం పరిరక్షణకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో తక్షణమే ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యన 1/70 చట్ట పరిరక్షణకు సుప్రీంకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆదివాసీ చట్టాలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు పోలోజు నాగేశ్వరావు జిల్లా ఉపాధ్యక్షులు మడివి దుర్గారావు తదితరులు ఉన్నారు.

## జిన్నూరులో పి ఎల్ రాజు జయంతి వేడుకలు.

ఇద్దరు విద్యార్థులకు రూ. 20వేలు ప్రతిభా పురస్కారం.

పేదలకు దుప్పట్లు పంపిణీ .



**పాలకొల్లు ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. జూన్ 28.** చక్ర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పెన్మెత్స లక్ష్మీపతి రాజు (పి యల్ రాజు )జయంతి వేడుకలను ఆయన స్వస్థలమైన జిన్నూరులో వారి కుటుంబసభ్యులు ఘనంగా నిర్వహించారు. తొలుత పి యస్ రాజు, ఆయన సతీమణి పి సీతమ్మల చిత్రపటాలకు మాజీ సొసైటీ అధ్యక్షులు పి సుబ్బరాజు స్థానిక పెద్దలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మే లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులు వై. స్నేహిత్ కుమార్, మీసాల సాహితి లకు ఒక్కొక్కరికి పది వేల రూపాయలు చొప్పున చెక్కులను అందచేశారు. 10మంది పేద వృద్ధ మహిళలకు దుప్పట్లు అందచేశారు. మెరిట్ విద్యార్థులకు 10వేల రూపాయలు చొప్పున బహుమతులు అందచేసినందుకు పియల్ ల్ రాజు కుమారులయిన గోపాలరాజు, వెంకటపతి రాజు (వర్మ ) లకు, ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజుకు విద్యార్థుల తల్లి తండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైర్రాజు శ్రీనివాసరాజు, పెన్మెత్స సూర్యనారాయణ రాజు (సూరిబాబు ) భూపతిరాజు సూర్యనారాయణ రాజు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సి హెచ్ శివజ్యోతి ఉపాధ్యాయులు వి యన్ యన్ మూర్తి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రతిభకు నిలువుటద్దం

సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించిన ఎల్లార్తి తిక్కస్వామి



**హొళగుంద,జూన్ 28 , ప్రజా జ్యోతి న్యూస్** - హొళగుంద మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామానికి చెందిన పేద దళిత కుటుంబానికి చెందిన విద్యార్థి ఎల్లార్తి తిక్కస్వామి మరోసారి తన ప్రతిభను చాటుకున్నాడు... గతంలో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రవేశ పరీక్ష లో రాష్ట్ర స్థాయిలో 25వ ర్యాంకు సాధించి అందరి ప్రశంసలు అందుకున్న ఎల్లార్తి తిక్కస్వామి తాజాగా నిన్న వెలువడిన ఆల్ ఇండియా పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రెన్స్ ఫలితల్లో ఆల్ ఇండియా 163 వ ర్యాంక్ సాధించి కర్ణాటక రాష్ట్రంలో ఉన్నటువంటి కలబురగి సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక లో పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ గవర్నెన్ పీజీ కోర్స్ ప్రవేశాల్లో ఓపెన్ కేటగిరి లో సీటు రావడం జరిగింది. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు కుటుంబ కష్టాలను అధిగమిస్తూ ఉన్నత లక్ష్యంతో ఉన్నత చదువుకై ముందుకు సాగుతున్న ఎల్లార్తి తిక్కస్వామి విజయం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోంది...ఎనిమిది ఏళ్ళ క్రితం తండ్రి మాల వీరేష్ మరణించినప్పటికీ తల్లి మాల ఉలిగమ్మ కష్టపడి ఇద్దరు కుమారులను చదివిస్తూ భర్త కలను నెరవేర్చేందుకు నిరంతరం కష్టపడ్డారు.. తన విజయంపై స్పందించిన ఎల్లార్తి తిక్కస్వామి, తల్లి త్యాగం, అన్నయ్యల దైర్యం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, నిరంతర కృషే ఈ విజయానికి కారణమని తెలిపారు... గ్రామీణ ప్రాంతాల్లోనూ అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, లక్ష్యసాధన కోసం పట్టుదలతో కృషి చేస్తే ఏ విజయమైనా సాధ్యమేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, పలువురు ప్రజాప్రతినిధులు ఎల్లార్తి తిక్కస్వామిని అభినందిస్తూ, తను భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పేదరికం అవకాశాలను అడ్డుకోలేదు... కృషి, పట్టుదల ఉంటే విజయమే చిరునామా" అని ఎల్లార్తి తిక్కస్వామి మరోసారి నిరూపించాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థి ఎల్లార్తి తిక్కస్వామిపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

## గొల్లప్రోలులో పల్స్ పోలియో కేంద్రాలను పరిశీలించిన బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలుపోలియో రహిత భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని బీజేపీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు పిలుపునిచ్చారు. గొల్లప్రోలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల కేంద్రాలను ఆదివారం ఆయన కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం చిట్టా మధు మాట్లాడుతూ.. 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి బిడ్డకు పల్స్ పోలియో చుక్కలు వేయించడం ద్వారా సంపూర్ణ రక్షణ లభిస్తుందన్నారు. పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడుకోవడం సురక్షితం, సులభమని పేర్కొన్నారు. “పల్స్ పోలియో ప్రతి బిడ్డకు రక్షణ – పోలియో అంతం మనందరి బాధ్యత” అని ఆయన గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు మలిరెడ్డి నారాయణరావు, కర్రి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి చీపూరీ భాస్కరరావు, ఉపాధ్యక్షుడు బోడకుర్తి వెంకటరమణ, మేడసాని కామరాజు, ఓబీసీ మోర్చా నాయకులు తంగెళ్ళ బాబురావు, స్థానిక వైద్యులు, పల్స్ పోలియో సిబ్బంది మరియు ఇతర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలియోకు చెక్.. ప్రతి చిన్నారికి రెండు చుక్కలే రక్ష!

**డొంకరాయిలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం**

**“పోలియో రహిత సమాజమే లక్ష్యం.. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి” -- ఎంపీటీసీ కరకా వెంకటరమణ**



**మోతుగూడెం, జూన్ 28 (ప్రజాజ్యోతి):** చిన్నారుల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం డొంకరాయి గ్రామంలోని ఏపీఎస్ ఆర్టీసీ బస్‌స్టాండ్ ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డా. ఈక్షిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డొంకరాయి ఎంపీటీసీ కరకా వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కరకా వెంకటరమణ మాట్లాడుతూ, “పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామి కావాలి. ఐదేళ్లలోపు ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడటం అందరి బాధ్యత” అని అన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా గిరిజన, మారుమూల ప్రాంతాల్లో సేవలందిస్తున్న ఆరోగ్య, ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది సేవలు అభినందనీయమని కొనియాడారు.పీహెచ్‌సీ వైద్యాధికారి డా. ఈక్షిత్ మాట్లాడుతూ, మంగంపాడు పీహెచ్‌సీ పరిధిలో 764 మంది అర్హులైన చిన్నారుల కోసం 20 పోలియో బూత్‌లు, అదనంగా రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. బూత్‌కు రాని పిల్లలను గుర్తించి ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా గ్రంథాలయ కమిటీ ఉపాధ్యక్షులు మామిడి ఈశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్‌లు పిల్లా శ్రీనివాసరావు, నాగ్ జయదాస్, మహిళా పోలీస్ బేబీ, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్త సావిత్రి, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ టీమ్‌లో కోరుకొండ మల్లేశ్వరరావుకు కీలక బాధ్యత

**– శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గానికి ప్రెసిడెంట్ సెక్రటేరియట్ సపోర్ట్ టీమ్‌లో అవకాశం**

**– నమ్మకాన్ని నిలబెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న కె.ఎం.ఆర్**




**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** జనసేన పార్టీ సంస్థాగత బలోపేతందిశగా పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కార్యక్రమంలో భాగంగా, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గానికి “అధినేత పవన్ కళ్యాణ్ (“ప్రెసిడెంట్ సెక్రటేరియట్ సపోర్ట్”) టీమ్‌లో జిల్లా పార్టీ కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వర రావు ( కె. ఎం .ఆర్ ) కు కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కె.ఎం.ఆర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, ఈ అవకాశం కల్పించిన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.,అధినేత ఆశయాలు, ఆదేశాలు మార్గదర్శకాలను సంపూర్ణంగా అనుసరిస్తూ, తనకు అప్పగించిన బాధ్యతను పూర్తి నిబద్ధతతో, నిజాయితీతో, నిస్వార్థంగా వంద శాతం సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాల సాధనతో పాటు పార్టీ బలోపేతం కోసం మరింత అంకితభావంతో, క్రమశిక్షణతో శ్రమించి పనిచేస్తానన్నారు.ఈ విలువైన అవకాశాన్ని కల్పించిన పార్టీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ,పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానన్నారు.

# గొల్లప్రోలులో ఘనంగా పల్స్ పోలియో పాదాలమ్మ తల్లిని దర్శించుకున్న టీడీపీ పట్టణ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పాపయ్య చావిడి వీధిలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు చిన్నారుల చేతుల్లోనే ఉందని, వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదగడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. “ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు పోలియో రహిత భారతదేశం” అనే లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఒక్క చిన్నారి కూడా చుక్కలు వేసుకోకుండా ఉండిపోకూడదని ఆయన సూచించారు. అనంతరం, గొల్లప్రోలు రైల్వే స్టేషన్ సమీపంలో జరుగుతున్న శ్రీ పాదాలమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు గుండ్ర సుబ్బారావు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.జాతర సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు గుండ్ర సుబ్బారావుకు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన గ్రామ ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ ప్రగతికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**– ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** కాకినాడ నగరంలోని శుభం కాపు కళ్యాణ మండపంలో “కాప్స్ రాక్స్” ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమానికి కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడినప్పటికీ ప్రతిభ కలిగిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడం ఎంతో అభినందనీయమైన సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యను అత్యంత శక్తివంతమైన ఆయుధంగా భావించి క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని, భవిష్యత్తులో సమాజాభివృద్ధికి తమ వంతు సేవ చేయాలని ఆకాంక్షించారు.విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కాప్స్ రాక్స్ వ్యవస్థాపకులు, నిర్వాహకులను అభినందిస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృత స్థాయిలో కొనసాగాలని అన్నారు. సమాజంలో దాతలు, సేవా సంస్థలు విద్యార్థుల భవిష్యత్తు కోసం ముందుకు రావడం ఎంతో సంతోషకరమని తెలిపారు.ఈ సందర్భంగా 2026-27 విద్యా సంవత్సరానికి విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల నిమిత్తం రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కాప్స్ రాక్స్ ఫౌండర్‌కు అందజేశారు. భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం తన వంతు సహకారం కొనసాగుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాప్స్ రాక్స్ ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవిత , ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు
- ప్రతీ చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి
- రాష్ట్రాన్ని పూర్తి స్థాయి పోలియో రహితంగా నిలబెట్టాలన్నదే లక్ష్యం : మంత్రి సవిత
- ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం పల్స్ పోలియో కార్యక్రమం
- పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరం : ఎమ్మెల్యే బోండా ఉమా
- చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- రెండు పోలియో చుక్కలతో చిన్నారుల ఆరోగ్యానికి సంరక్షణ : చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** చిన్నారులను పోలియో వ్యాధి నుండి సంపూర్ణంగా రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో 2026 కార్యక్రమాన్ని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం లో మధురానగర్ హెల్త్ సెంటర్ లో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రాన్ని పూర్తిస్థాయి పోలియో రహితంగా మార్చాలన్న లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఐదేళ్లలోపు ప్రతీ చిన్నారికి పోలియో చుక్కలు వేయడం ద్వారా వారి భవిష్యత్ ను సురక్షితంగా కాపాడుకోవచ్చునని తెలిపారు. ప్రతీ తల్లిదండ్రులు తమ చిన్నారులను సమీపంలో ఉన్న పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోండా ఉమా మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని అన్నారు. పోలియో నిర్మూలనలో.ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమన్నారు. ఏ ఒక్క చిన్నారి పోలియో చుక్కలు వేయించుకోకుండా ఉండేలకుండా వైద్య సిబ్బంది ఆశావర్కర్లు అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం చైర్మెన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ పై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన సమాజం అందించేందుకు శ్రీకారం చుట్టిన ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీ చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నంద్యాల పార్లమెంటరీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీలో కంటి మధుకు స్థానం



**బేతంచర్ల, జూన్ 28(ప్రజా జ్యోతి)** బేతంచర్లకు చెందిన జనసేన పార్టీ నాయకుడు శ్రీ కంటి మధును జనసేన పార్టీ నంద్యాల పార్లమెంటరీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సభ్యుడిగా పార్టీ నియమించింది.ఈ సందర్భంగా మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను నంద్యాల జిల్లా నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కంటి మధు మాట్లాడుతూ, నపై నమ్మకం ఉంచి కమిటీ సభ్యుడిగా అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు, పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నిజాయితీ, అంకితభావంతో బాధ్యతలను నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.నంద్యాల పార్లమెంటరీ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం శ్రమిస్తానని ఆయన అన్నారు.

# సభ్యత్వం నుంచి నాయకత్వం వరకు ప్రతి కార్యకర్త ఎదగాలి

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## :- ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రాలయం జనసైనికులు



**కౌతాళం జూన్ 28 ప్రజా జ్యోతి**జనసేన పార్టీ కార్యచరణ సమావేశంలో కర్నూలు పార్లమెంట్ ప్రతినిధులు సభ్యత్వం నుంచి నాయకత్వం వరకు ప్రతి కార్యకర్త ఎదగాలి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళగిరిలో ఘనంగా జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సమావేశంలో హాజరైన మంత్రాలయం నియోజకవర్గం నుంచి హాజరైన జనసేన సారథులు మంగళగిరిలోనే సికె కన్వెన్షన్ హాల్లోనే జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహించిన జనసేన నిర్మాణ సారతల సమాచార సేకరణ కమిటీ కార్యచరణ సమావేశం శనివారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో కర్నూల్ పార్లమెంట్ కమిటీ తరఫున మంత్రాలయం నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు ఎస్. రామాంజనేయులు కే. అబ్దుల్ ఖాదర్ జిలకర గణేష్ ప్రతినిధులుగా హాజరయ్యారు 12 సంవత్సరాల క్రితం ఎటు చూసినా ఒంటరి ప్రయాణం చేతిలో దీపం లేకపోయినా గుండె నిండా ధైర్యంతో జనసేన ప్రాణం మొదలైంది ఆరోజు ఆ ప్రయాణానికి తోడుగా లక్షలాదిమంది జనసైనికులు విశ్వాసం అంకితభావం జత కలిసి నేడు ఆశయాల అఖండ జ్యోతిగా నిలిచాయి ఆ వెలుగు భావితరాలకు దారి చూపే ధ్రువతారగా నిలపడడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు,మెంబర్షిప్ టు లీడర్షిప్ 2025లో నిర్వహించిన సేనతో సేనాని కార్యక్రమంలో ప్రకటించిన విధంగా పార్టీ నిర్మాణాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారు జనసేనలో ప్రతి కార్యకర్త ఒక ఉద్యమి అని పార్టీ సిద్ధాంతాల ను ప్రజల్లోకి తీసుకెళ్లే కొత్త నాయకత్వాన్ని తయారు చేయడమే నిర్మాణ సారథుల ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న సామాన్య కార్యకర్త సైతం ఉన్నతమైన నాయకత్వం స్థాయికి ఎదిగేలా సంస్థగత నిర్మాణాన్ని మరింత చేద్దామని ఆయన పిలుపునిచ్చారు ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. సభ్యత్వం తీసుకున్న సామాన్య కార్యకర్త సైతం ఉన్నతమైన నాయకత్వ స్థాయికి ఎదిగేలా సంస్థ గత నిర్మాణాన్ని మరింత బలపెతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. కర్నూల్ పార్లమెంట్ సారథులకు ఆత్మీయ భేటీ సమావేశంలో అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లాకు చెందిన సారథులతో ఆత్మీయంగా సమావేశమయ్యారు ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలపేతం సంస్థగత నిర్మాణం పై పలు కీలక సూచనలు చేశారు బలమైన సంస్థ గత నిర్మాణమే జనసేన విజయానికి అసలైన పునాది అని తెలిపారు.

# రేఖపల్లిలో ముగింపుదశకు చేరిన కొర్రాజులు సార్లమ్మ జాతర!..









### అట్టహాసంగాముగింపు వేడుకలు!..

### హాజరుకానున్నఅతిరథమహారథులు!..

**వి.ఆర్.పురం,జూన్28(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఆదివాసీ నాయకపోడు, కొండరెడ్ల ఆరాధ్య దైవాలైన పెద్ద సార్లమ్మ, చిన్నసార్లమ్మ మరియు రాజుల (కుమారులు) సమక్షంలో గత 10 రోజులుగా అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుగుతున్న,వరరామచంద్రాపురం,మండలం రేఖపల్లి జాతర ముగింపు ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది.ప్రతి రెండు సంవత్సరాలకొకసారిజరిగే ఈమహా జాతర కొండరెడ్లు, నాయకపోడు మరియు ఇతర గిరిజన,గిరిజనేతర ప్రజల ఉద్వేగభరితమైన,అత్యంత సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే అతిపెద్ద సాంస్కృతిక పండుగగా రాజుల కొలువు నిలుస్తోంది. కనులపండువగా తల్లులు-కొడుకుల కలయిక గత శనివారంరాత్రి కోటారుగొమ్ము గ్రామంనుండి చిన్నసార్లమ్మ, దారపల్లి,గ్రామం నుండి పెద్దసార్లమ్మ అడవి మార్గంగుండా ప్రయాణించి,రేఖపల్లిలోని నల్లకుంట చెరువు శివారులో తమ నలుగురు కుమారులు (రాజులు) గొడుగుల రూపంలో ఉన్న చోటుకు చేరుకున్నారు.సాంప్రదాయ వాయిద్యాలు,డప్పు దరువుల నడుమ అత్యంతఉద్వేగభరితంగా సాగిన ఈతల్లులు-కొడుకుల కలయిక ఘట్టాన్ని చూసేందుకు భక్తులు వేలసంఖ్యలో బారులు తీరారు.?నేడే ముగింపు వేడుకలు గిరిజన సంస్కృతికి అద్దంపట్టే ఘట్టాలు,?ఎంతో ప్రాధాన్యత కలిగిన,గిరిజన సంస్కృతికి అద్దం పట్టే ఈజాతర ముగింపు వేడుకల్లో (మంగళవారం నాడు) మండలంలోని గిరిజన బిడ్డలు,గిరిజనేతర బిడ్డలు విద్యార్థులు,భక్తులు భారీఎత్తున పాల్గొననున్నారు.పూజలు నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాలలహక్కుల రక్షణ కమీషన్ సభ్యులు,ఉండవల్లి గాంధీ బాబు,వరరామచంద్రాపురం, తహశీల్దార్ సరస్వతీ,రెవిన్యూ ఆర్.ఐ, రామకృష్ణ,రంపచోడవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి,జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి, శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, దంపతులు,పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొర్రాజులు దేవస్థానం సభ్యులు సాదరంగా ఆహ్వానించి జాతర విశిష్టతను వివరించారు.

### సాంప్రదాయ నృత్యాలు మొక్కుబడులు!..

ముగింపురోజున గిరిజన,యువతీ యువకులు సాంప్రదాయ దుస్తులు ధరించి చేసే 'రేలా' నృత్యాలు, కొమ్ము నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. భక్తులు తమకోరికలు నెరవేరినందుకుగాను అమ్మవార్లకు కోళ్లు,మేకలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకోనున్నారు.భారీగా తరలిరానున్న భక్తులు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుండి కూడా గిరిజన, గిరిజనేతర,భక్తులు ఈముగింపు ఉత్సవానికి తరలివచ్చే అవకాశం ఉంది.

### అధికారుల విస్తృత ఏర్పాట్లు!..

భక్తులరద్దీని దృష్టిలోఉంచుకుని స్థానిక యంత్రాంగం,పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసింది.తాగునీరు,వైద్య శిబిరాలు,రవాణా సౌకర్యాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు చర్యలు చేపట్టారు. జాతర కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.?అటవీ ప్రాంతమంతా అమ్మవార్ల నామస్మరణతో,భక్తిభావంతో మారుమోగుతుండటంతో రేఖపల్లి పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం సంతరించుకుంది.విద్యుత్ అలంకరణతో స్వాములు,అమ్మవార్ల, దేదీవ్యమానంగా దర్శనం నిప్పుల గుండం తొక్కేకార్యక్రమంతో జాతర ముగుస్తుంది.ఈ ఏడాది భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో కమిటీ సభ్యులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# పోలియో రహిత సమాజం కోసం పనిచేద్దాం!..

## అనుకున్న టార్గెట్ అద్భుతంగా చేరుకున్నాం!..మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్!..

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు!..





**వి.ఆర్.పురం జూన్28(ప్రజాజ్యోతి ప్రతినిధి )**అప్పుడే పుట్టిన పిల్లల నుండి, ఐదేళ్లలోపుపిల్లలందరికీ విధిగా పల్స్‌పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని, ఫోలియోరహిత సమాజంకోసం పనిచేద్దామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కులరక్షణ కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధిబాబు, చెప్పారు.ఆదివారం రేఖపల్లి పి.హెచ్.సి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, ఆద్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారుస్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.దేశ భవిష్యత్తు అయిన చిన్నారుల ఆరోగ్యకరమైన జీవనంకోసం పోలియో చుక్కలు వేయించడం మనందరి సామాజిక బాధ్యతని తెలిపారు. పోలియో రహిత భారతదేశంకోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, మాట్లాడుతూ వివరాలు ఈవిధంగా!.. రేఖపల్లి, పి.హెచ్. సి,పరిధిలో పోగ్రామ్ అద్భుతంగా జరిగిందని అన్నారు.6 సచివాలయాల పరిధిలో 30బూతుల్లో, 2 రూట్లలో, అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 5 సంత్సరాలపిల్లలు మొత్తం 1485 మంది ఉన్నారని వీరిలో 1430 మందికి పల్స్ పోలియో చుక్కలు వేశామని,నాతో పాటుసిబ్బంది సహాకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని వివరించారు. మిగిలిన 55 మంది రెండవరోజు ఇంటింటి సర్వేలో పల్స్ పోలియో తప్పనిసరిగా చేస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,వై.కా.పా,మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, సీనియర్ వై.కా.పా నాయకులు చిక్కాల బాలకృష్ణ(బాలు) తదితరులు హాజరయ్యారు.చింతూరు డిప్యూటీ డి.ఎం,హెచ్.వో,విజిట్ చేయడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ పేర్కొన్నారు.

# నిండు జీవితానికి రెండే చుక్కలు .... తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప



**కౌతాళం, జూన్ 28 ప్రజా జ్యోతి** మండలంలోని వల్లూరు గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ పాల్గొన్నారు. అడివప్ప గౌడ్ చేతులు మీదుగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ పిల్లల నిండు జీవితానికి రెండే పోలియో చుక్కలు చాలిని అన్నారు. పల్స్ పోలియో అనేది 0 నుండి 5 సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలందరికీ పోలియో వ్యాక్సిన్ అందించడం ద్వారా దేశం నుండి పోలియోను పూర్తిగా నిర్మించడానికి భారత ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ముఖ్యంగా పుట్టిన వెంటనే పిల్లల నుండి మొదలుకొని ఐదు సంవత్సరాలు వయస్సు నిండే వరకు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలలో పోలియో వైరస్ వల్ల కలిగే పక్షవాతం, జీవితకాలం వైకల్యం మరియు మరణం సంభవించకుండా ఇది రక్షణనిస్తుందని అడివప్ప గౌడ్ అన్నారు. కాబట్టి ఐదు సంవత్సరం లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సిబ్బంది, మహిళలు, తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు...జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు





**కౌతాళం, జూన్ 27 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం పల్స్ పోలియో కార్యక్రమం. ఈరోజు కౌతాళం మండలం సులేకేరి గ్రామంలో గ్రామ పెద్దలు పిలుపు మేరకు పాఠశాల నందు నిర్వహిస్తున్న పోలియో కార్యక్రమంలో పాల్గొని పుట్టిన పిల్లల వయస్సు నుండి 5సం"ల లోపు పిల్లలకు రెండు చుక్కలు వేసి సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా కొనసాగించడం ముఖ్య లక్ష్యంగా కొనసాగుతుందని,మీ గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రం లేదా పాఠశాల నందు కార్యక్రమం జరిగిందని,బూత్‌లకు రాలేని పిల్లల కోసం ఆరోగ్య కార్యకర్తలు జూన్ 29,30 తేదీలలో ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తారు అని,పిల్లలకు జీవితాంతం వచ్చే అంగవైకల్యం నుండి కాపాడడం పోలియో చుక్క అని,సాధారణంగా టీకాలు వేయిస్తూ పోలియో చుక్కలు కూడా తప్పక వేయించాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు కురువ ఈరన్న, బుడదొడ్డి, హనుమంతు రెడ్డి మొదలగు ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## భావితరాలకు రెండు చుక్కలు...



**కంబదూరు జూన్ 28:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలం లోని కొత్త ఐపార్సప ల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా , గిరిజన సంక్షేమ సంఘం రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు ఐపార్సపల్లి ఇస్లావత్ సూర్య నాయక్, చిన్నారులకు పల్స్ చుక్కలు వేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 – 5 సంవత్సరాల మధ్య ఉన్న ప్రతి చిన్నారికి చుక్కలు వేయించి , పోలియో వ్యాధి నిర్మూలన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు..నిండు నూరేళ్ల జీవితానికి రెండే రెండు చుక్కలు అని ఆయన పేరొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, చిన్నారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# కాన్సర్ బాధితుడికి కింతలి గ్రామస్తుల చేయూత

**- రూ. 1.35 లక్షల ఆర్థిక సహాయం అందజేత**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం కింతలి గ్రామానికి చెందిన సనపల రాజారావు గత కొన్ని రోజులుగా కాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. చికిత్స నిమిత్తం ఆయన కుటుంబం ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిన కింతలి గ్రామానికి చెందిన దాతలు ,పెద్దలు , యువకులు , వారి స్నేహితులు మానవతా దృక్పథంతో స్పందించారు. అందరూ సంయుక్తంగా రూ. 1,35,601 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తాన్ని విశాఖపట్నం గోపాలపట్నంలో నివాసం ఉంటున్న రాజారావు కు వారి నివాసం వద్దకు వెళ్ళి అందించారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేసిన ప్రతీ ఒక్కరికి సనపల రాజారావు ,వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబానికి గ్రామస్తులు అందించిన ఈ ఆర్థిక సహాయం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.

## బ్రహ్మంగారి మఠం మండలంలో 94 శాతం పల్స్ పోలియో విజయవంతం



**బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి జూన్ 28** మండల కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మండలంలో 94 శాతంగా నమోదయిందని హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజ్ తెలియజేశారు.మండలంలో మొత్తం 46 బూతులకు గాను 4173 మంది పిల్లలు ఉండగా అందులో ఈరోజు 3909 మంది పిల్లలకు పల్స్ పోలియో బూతులలో ఈరోజు 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలియజేశారు.జిల్లాలోనే టాప్ టెన్ లో బి.మఠం పీహెచ్సీ ఉండడం వల్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.మండలంలో మొత్తం 5 రూట్లకు గాను 198 మంది సిబ్బంది పాల్గొని ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆయన తెలియజేశారు.అలాగే ఆంధ్రప్రదేశ్ లోనే మన జిల్లా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడంలో 11వ స్థానంలో ఉండడం కూడా గర్వించదగ్గ విషయమని ఆయన తెలిపారు.

## పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

చిన్నారుల భవిష్యత్తుకు 'పోలియో' రక్ష

గన్నవరంలో చుక్కలు వేసి ప్రారంభించిన బొల్లా పుల్లయ్య



**ఎటపాక, జూన్ 28 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ.. పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి, పోలియో రహిత దేశ సాధనకు పల్స్ పోలియో కార్యక్రమం కీలకమని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది రూప చంద్రిక, ఆశా కార్యకర్త పద్మ, అంగన్వాడీ కార్యకర్తలు వసంతాల కళావతి, కుంజా విజయ కుమారి, స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు భారీ వర్షం

-చెరువులా మారిన మెయిన్ రోడ్డు..!

డ్రైన్లు కబ్జాతో ప్రజలు ఇక్కట్లు!



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణ పరిధిలో డ్రైనేజీ కాల్వల ఆక్రమణలు ప్రజల పాలిట శాపంగా మారాయి.ఆదివారం కురిసిన భారీ వర్షానికే గొల్లప్రోలు ప్రధాన మెయిన్ రోడ్డు చెరువును తలపించింది.కేవలం గంటపాటు కురిసిన వర్షానికే డ్రైనేజీల ద్వారా దిగువకు మురికి నీరు ప్రవహించే అవకాశం లేకపోవడంతో కాలువలు పొంగిపొర్లాయి.దీంతో మెయిన్ రోడ్ జంక్షన్ లో మోకాళ్ళ లోతు నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మెయిన్ రోడ్డు పై పలువురు వ్యాపారస్తులు నిబ్బందులకు విరుద్ధంగా కట్టడాలు, షాపులు నిర్మించి మురుగునీరు ప్రవహించే కాలువలను కబ్జా చేయడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు తెలిపారు. ఇటీవల రహదారికి ఆనుకుని నిబంధనలకు విరుద్ధంగా రెండు షాపులు నిర్మించిన ఒక వ్యాపారి కాలువను ఆక్రమించుకోవడంతోనే రోడ్డుపైకి మురికి నీరు ప్రవహించిందని పట్టణవాసులు మండిపడుతున్నారు.

### అసలు కారణం ఇదేనా

వ్యాపార సముదాయాలు,భవనాల నిర్మాణాల వల్ల ప్రధాన డ్రైనేజీ కాల్వలు ఆక్రమణకు గురైన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నారు.దీనికి తోడు కాల్వల్లో పూడిక తీయకపోవడంతో నీటి ప్రవాహానికి తీవ్ర అడ్డంకులు ఏర్పడి మురికి నీరు ముందుకు వెళ్లే మార్గం లేక రోడ్డుపైకి ఉధృతంగా ప్రవహిస్తోంది.

### ప్రజల ఆగ్రహం

కొద్దిపాటి వర్షానికే పట్టణం నడిబొడ్డున ఈ పరిస్థితి ఉంటే రాబోయే వర్షాకాలంలో భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి ఏంటని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, కాల్వల ఆక్రమణలను తొలగించాలని, పూడికతీత పనులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని గొల్లప్రోలు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కూనవరం మండలంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం..“రెండు చుక్కలు

-- నిండు జీవితానికి పునాది”

జగ్గవరం, కూనవరం కేంద్రాల్లో నాయకుల పాల్గొనిక -- ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని పిలుపు

రెండు చుక్కలు-- నిండు జీవితానికి భరోసా-- కూనవరం మండలం అంతా పల్స్ పోలియో సందడి





**కూనవరం జూన్ 28 ప్రజా జ్యోతి** కూనవరం, పోలియో రహిత భారత నిర్మాణమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం కూనవరం మండలంలోని జగ్గవరం, కూనవరం అంగన్వాడీ కేంద్రాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు.జగ్గవరం అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ కూనవరం మండల ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, బీజేపీ రాష్ట్ర నాయకులు నోముల రామారావు, టీడీపీ జగ్గవరం బూత్ కన్వీనర్ బోడ వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అదే విధంగా కూనవరం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, “రెండు చుక్కల పోలియో మందు ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బలమైన పునాది. పోలియో రహిత భారత్ సాధన ప్రతి ఒక్కరి బాధ్యత. ఐదేళ్లలోపు ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా తల్లిదండ్రులు తప్పనిసరిగా వేయించాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. “పోలియో రహిత భారత్ కోసం మనమంతా రెండు చుక్కలు నిండు జీవితానికి పునాది” అనే నినాదంతో మండలవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా సాగింది.

# వరుణుడు కరుణించేనా?..

పంటలు పండేనా!..

ఈసంత్సరం వరిపంటకు గడ్డుకాలమేనా?..

అన్నదాతలకు శాపంగామారిన ప్రతికూల వాతావరణం!..

**వి.ఆర్.పురం,(ప్రజాజ్యోతి ప్రతినిధి)**భూమిని నమ్ముకొని చెమటను చిందించి,అన్నంపెట్టే అన్నదాత గుండెల్లో మళ్లీ భయం గుబులు మొదలైంది.ప్రతీ ఏటా ఈపాటికి ఏజెన్సీ ప్రాంతంలోని వరినారుమళ్లు,పొలాలు,పచ్చని పైర్లతో కలకలాడాల్సిన పొలాలు, చెరువుల నిండి జలకలతో నిండుగా ఉండాల్సిన చెరువులు, ప్రస్తుత వాతావరణ మార్పులతో వెలవెల పోతున్నాయి.అన్నదాతలు ఆకాశంవైపు కళ్ళుకాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.ఈ ఏడాది చూడబోతే, వరి పంటలకు గడ్డుకాలం ఎదురయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే వరిపంటలకు గడ్డుకాలమేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నైరుతి రుతుపవనాలు సకాలంలో ప్రవేశించినా ఆశించినస్థాయిలో వర్షాలుకురవకపోవడంతో వరిసాగుపై తీవ్రప్రభావం చూపుతుంది.అప్పుడప్పుడు పడుతున్న చినుకులు భూమి తడవడానికే తప్ప సాగుకి పునాది వేసే పరిస్థితి లేదు.ధీంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అన్నదాతలు జూన్ నెలలో అడపాదడపా పడిన కొద్దిపాటి జల్లులకు కనీసం త్రాగేందుకు పశువులకు చెరువుల్లో నీరులేని పరిస్థితి ఏర్పడింది.భూమిలో సరైన తేమ లేనందున కొన్నిచోట్ల వరినారుమళ్లను కూడా సిద్ధం చేసే పరిస్థితిలేదు. ఇప్పటి వరకు కనీసం సగటువర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో అన్నదాతలకు తీవ్రమైన వత్తిడిలో రైతులు ఆందోళన చెందుతున్నారు.భూగర్భ జల మట్టాలు పడిపోయి అన్నదాతలకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.సరైన వర్షాలు లేకపోవడంతో రైతన్నలు నిరాశ చెందుతున్నారు.ఏది ఏమైనా పంటలు పండాలంటే పుష్కలంగా వర్షాలు కురావాల్సిందే,చుట్టూ జీవనధులు ఉన్నా ఇబ్బందులు తప్పడంలేదు.పోలవరం ప్రాజెక్టుతో బలమైన భూములు ముంపునకు గురికావడంతో దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు కొట్టుమిట్టాడుతున్నారు.





# కేజీబీవీ ఉపాధ్యాయినీల సమస్యలు పరిష్కరించాలి

– కేజీబీవీ రాష్ట్ర కార్యదర్శి దేవానంద రెడ్డికి యుటియఫ్ కడప జిల్లా శాఖ వినతి.



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28 (ప్రజా జ్యోతి)** కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినీల సమస్యలను పరిష్కరించాలని కేజీబీవీ రాష్ట్ర కార్యదర్శి డి.దేవానంద రెడ్డికి యుటిఎఫ్ కడప జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. ఆదివారం ఉదయం కేజీబీవీ పాఠశాలల కార్యదర్శి దేవానందం రెడ్డి కాశీనాయన మండలంలోని కొండ్రాజు పల్లెకు విచ్చేసిన సందర్భంగా ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ కెజిబివి పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది చాలీచాలని జీతాలతో పనిచేస్తూ, ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారన్నారు. వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచే యాలని కోరారు.కడప జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో ప్రిన్సిపల్స్ మరియు టీచర్స్ గా పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగుల సేవల పునరుద్ధరణ మరియు బదిలీల కు సంబంధించిన విషయంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పును అనుసరించి పాత పని ప్రదేశాలలో విధుల్లోకి చేర్చు కుంటూ, తగిన ఉత్తర్వులు జారీ చేయుటకు తగు చర్యలు తీసుకొన వలసినదిగా కోరారు. అలాగే కడప జిల్లాలోని వివిధ కేజీబీవీ లలో 2025 అక్టోబర్ మాసం నుండి 2026 ఏప్రిల్ నెల చివరి పని దినం వరకు పనిచేసిన పార్ట్ టైం పీజీటీలకు మార్చి నెల వరకు మాత్రమే వేతనాలు చెల్లించడం జరిగింద ని, ఏప్రిల్ నెలకు సంబంధించి వారు పనిచేసినప్పటికీ జీతాలు చెల్లించలేదని పేర్కొన్నారు. జిల్లా అధికారులు కేజీబీవీ సిబ్బందితో పని చేయించుకుని జీతాలు చెల్లించే సందర్భంలో రాష్ట్ర అధికారుల ఆదేశాలు అవసరమని కాలయాపన చేయ డం తగదన్నారు. వారు పనిచేసిన కాలా నికి వేతనం చెల్లించుటకు తగు ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా వారు కోరారు. అలాగే కేజీబీవీ సిబ్బందికి హెల్త్ కార్డులు మరి యు ఈపిఎఫ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వారికి ఉద్యోగ భద్రతతో పాటు పని ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయినీల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కార్యదర్శి కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కేజీబీవీ రాష్ట్ర కార్యదర్శి డి.దేవానందరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయినీల బదిలీల విషయంలో కోర్టు తీర్పు విషయాన్ని ప్రభుత్వంతో చర్చించి, సంబంధిత ఉపాధ్యాయినీలకు తగు న్యాయం చేస్తామన్నారు. మిగతా సమస్యల పట్ల కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కుర్రా చెన్నయ్య, కె.ప్రసాద్ డి.సుబ్బారావు, కె.సుధాకర్, జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్ ఓబుల్ రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి జోజయ్య, కేజీబీవీ ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్కయ్య గారి జన్మదిన వేడుకలు.

**ముత్తుకూరు, జూన్ 28( ప్రజా జ్యోతి)** సర్వేపల్లి నియోజకవర్గ మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షుడు అక్కయ్య గారి ఏడుకొండలు జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి మండల కేంద్రం లో ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ చేయించారు. అదేవిధంగా ఆత్మీయ సన్మానం జరిగింది. నీలంతో పాటు పలువురు అక్కయ్య గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరి

**- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు , రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం లో టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల లోపు ప్రతీ ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి అని అన్నారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ,పోలియో వంటి ప్రమాదకరమైన వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈ. ఓ పొన్నాడ జగదీష్ , తాడివలస హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

చెన్నూరులో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు. కడప జిల్లా అధ్యక్షులు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో పెడపల్లె జయ భారత్ రెడ్డి సమక్షంలో నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు.అధ్యక్షులుగా. రామాయణం అమర్నాథ్ సెక్రటరీ పెడబల్లి నారాయణరెడ్డి ట్రెజరర్. ఆవుల బసిరెడ్డి ఉపాధ్యక్షులు.. సురా చైతన్య రెడ్డి సహాయ కార్యదర్శి. పి అమర్నాథ్ రెడ్డి ఈసీ అవేర్నెస్.శ్రీలక్ష్మి ఈసీ హెల్త్. బి ప్రతాప్ రెడ్డి ఈసీ ఎడ్యుకేషనల్. అద్దంకి విశ్వనాథ్ ఈసీ ఎమర్జెన్సీ. సందు సురేష్ (ఆటో బాబు) కార్యవర్గం ప్రజలకు మరింత సేవ చేసి మానవతా సంస్థకు మరింత సేవ చేసి ముందుకు తీసుకుపోవాలని, కార్యవర్గం నూతనంగా ఎన్నికైన వారు కష్టపడి ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవతా కడప సభ్యులు సుబ్బరాయుడు, జిల్లా ప్రచార కమిటీ సభ్యులు జీ ఎన్ భాస్కర్ రెడ్డి, జిల్లా సభ్యులు ఇంది రెడ్డి శివారెడ్డి, చీర్ల సురేష్ యాదవ్, మాజీ అధ్యక్షులు లేవాకు వెంకటసుబ్బారెడ్డి, మరియు మానవతా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పామిడిలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం.



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడిపట్టణంలోని నాగిరెడ్డి .కాలనీలో ఏఎన్ఎం కృష్ణకుమారి నేతృత్వంలో ఆదివారం స్థానిక నాగిరెడ్డి కాలనీలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం లో తొలి రోజు 209 మందికి చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి పిల్లల గూర్చి ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరంలోపు గల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించుకోవాలని, రెండు చుక్కలు వారి జీవిత భవిష్యత్తులో వికలాంగులు కాకుండా కాపాడిన వారు అవుతారని, రహిత సమాజంను నిర్మించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి,ఏఎన్ఎం కృష్ణకుమారి, అంగనవాడి ఆయా జ్యోతి, ఆశా వర్కరు శోభారాణి, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కలు వేసిన కూటమి నాయకులు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం నిండు జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో కార్యక్రమం కాట్రేనికోన మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క పరిధిలో ఉన్నా ప్రతీ సచివాలయం నందు ఉన్నా సంఖ్య 1893 0-5 సంవత్సరాల పిల్లలు అందరకి ఈ చుక్కలా మందు వేయడం జరిగినది ఈ పల్స్ పోలియో కార్యక్రమం 3 రోజులు జరగనున్నది మొదటి రోజు మొదటి రోజు కేటాయించిన బూత్ నందు రెండొవ రోజు ఇంటింటికి ముడవో రోజు కూడా ఇంటింటికి వెళ్లి పూర్తి స్థాయిలో పిల్లలందరికి ఈ చుక్కలా మందు అందేలా వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు అంగన్వాడి కార్యకర్తలు తమ వంతు కృషితో పల్స్ పోలియో కార్యాక్రమం లో కూటమి నాయకులు ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఓగురి భాగ్యశ్రీ మరియు నాగిడి నాగేశ్వరరావు, గ్రంధి నానాజీ డాక్టర్.పి. నీలిమ డాక్టర్ బి. రోజా సూపర్వైజర్స్ ఐ. వైదుర్యం యం. క్రాంతి కుమార్ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గొల్లప్రోలులో వైభవంగా పాదాలమ్మ తల్లి జాతర

**పోటెత్తిన భక్తులు కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు రైల్వే స్టేషన్ సమీపంలో వేంచేసియున్న శ్రీ పాదాంబికా అమ్మవారి జాతర ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది.ఏటా నిర్వహించే ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలు, సువాసనలు వెదజల్లే పుష్పాలతో నయనానందకరంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి గొల్లప్రోలు పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయాయి.అమ్మవారికి పసుపు,కుంకుమ నైవేద్యాలు సమర్పించి భక్తులు దర్శించుకున్నారు.ప్రజలు తరలి రావడంతో ఆలయ పరిసరాలన్నీ ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ మొగలి అయ్యారావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఏర్పాటులను పర్యవేక్షించారు.

**కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి**

స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో వెలసిన పాదాలమ్మ తల్లిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని,ముఖ్యంగా



ప్రయాణీకులకు అమ్మవారు రక్షగా నిలుస్తుందని భక్తులు బలంగా నమ్ముతారు.తమను,తమ కుటుంబాలను చల్లగా చూడాలని కోరుకుంటూ భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున ఘటాలతో తరలివచ్చి



పసుపు, కుంకుమలు,చీర,సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు సత్యనారాయణ,గ్రంధి సత్తిబాబు, కేదారిశెట్టి ప్రసాద్,గొల్లపల్లి చిన్న కొండ తదితరులు పాల్గొన్నారు.

# నక్కల దిన్నె లో పల్స్ పోలియో విజయవంతం

**డాక్టర్లు పి.ఓబులేసు, కావ్య మాధురి.**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28 (ప్రజా జ్యోతి)** కడప జిల్లా చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏడు ఆయుస్మాన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల బూత్ లలో 0-5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు నక్కల దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి ఓబులేసు, డాక్టర్ పి. కావ్య మాధురి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని గ్రామాలలో పల్స్ పోలియో విజయవంతం అయిందన్నారు. అల్లాడుపల్లె ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ లో బద్వేలు డిప్యూటీ డి.యం. హెచ్ ఓ డాక్టర్ మల్లేష్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారని డాక్టర్ పి. ఓబులేసు తెలియజేశారు. పిహెచ్ సి పరిదిలో డాక్టర్ పి.ఓబులేసు అన్ని పోలియో కేంద్రాలు పర్యవేక్షిస్తూ కుందూనది పరిసరాల్లో పని చేస్తున్న వారి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. డాక్టర్ పి. కావ్య మాధురి ఎన్.అనంతపురం , యన్. ఒబాయపల్లె పోలియో కేంద్రాలలో చంటి బిడ్డలకు పోలియో



చుక్కలు వేశారు. ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య ఎనిమిది పోలియో కేంద్రాల పర్యవేక్షణ చేస్తూ ఎక్కడ పోలియో సిబ్బందికీ ఇబ్బంది కలగకుండా చూశారని తెలిపారు. అలాగే సూపర్ వైజర్స్ ప్రసాద్, భవానీ, రూట్ సూపర్ వైజర్స్ గా పని చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో యం ఎల్ హెచ్ పిలు కీర్తి, పర్వాట్ అంజుం, రాజ రాజేశ్వరి, సుమలత, శివమ్మ, ఉషా,నీలావతి, ఎ ఎన్ యంలు ఆరోగ్య మేరీ, లక్ష్మీ, కీర్తిదాయనీ. చంద్రకళ, శశిరాణి,అంజనమ్మ, సింధు.మరియు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.

# చల్లా నాగరాజు ఆధ్వర్యములో త్వరలో ఉచిత అంబులెన్స్ సేవలు

**చాగాలమర్రి , జూన్ 28( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి భూమ కుటుంబం అండతో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై ప్రజలకు అందుబాటులో ఉంటూ సామాన్య ప్రజలకు కానీ టిడిపి భూమా కార్యకర్తలకు అన్ని విషయాల్లో సహకరిస్తూ ఎవరికి ఏ అవసరం వచ్చినా మా వంతు వారి కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా చాగలమర్రి మండల ప్రజలకు సవినయంగా తెలియజేస్తున్నానని నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ చల్లా నాగరాజు అన్నారు. త్వరలో భూమా కుటుంబం ఆశీస్సులతో చాగలమర్రి మండల ప్రజలకు అత్యవసర సమయాలలో అందుబాటులో చాగలమర్రి మండల పరిధిలో ఒక ఎమర్జెన్సీ వాహనాన్ని అందుబాటులోకి తీసుకొని వస్తామని ఈ సందర్భంగా మన మండల ప్రజలకు తెలియజేస్తున్నాను. ఈ వాహనం సామాన్యులకు అన్ని వర్గాల ప్రజలకు రాజకీయాలకు అతీతంగా అందుబాటులో ఉండేలా చూస్తాము. అంతే కాకుండా చాగలమరి పట్టణంలో మా దృష్టికి వచ్చిన సిసి రోడ్లు , డ్రైనేజీలు విద్యుత్ దీపాలు ప్రజల వ్యక్తిగత సమస్యలు అన్నింటికీ చొరవ తీసుకొని చాగలమర్రి ప్రజలకు



అందుబాటులో ఉంటూ ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు మైనారిటీ నాయకులు బషీర్, కరీముల్లా టిడిపి నాయకులు శివాలయం ధర్మకర్త వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కశినేని ఓబులేసు, శంకర్ సుబ్బారావు, దాదా పీర్, అబ్దుల్లా, రాళ్ల షరీఫ్, కామిశెట్టి మధు, రామతీర్థం, రంగనాయకులు, నాగార్జున, వీర మహీంద్ర, నారాయణ, దస్తగిరి, లాల్ భాష సమ్మద్, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సల్లా నాగరాజు ఆధ్వర్యములో త్వరలో ఉచిత అత్యవసర వాహన సేవలు..........





**చాగాలమర్రి , జూన్ 28( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి భూమ కుటుంబం అండతో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై ప్రజలకు అందుబాటులో ఉంటూ సామాన్య ప్రజలకు కానీ టిడిపి భూమా కార్యకర్తలకు అన్ని విషయాల్లో సహకరిస్తూ ఎవరికి ఏ అవసరం వచ్చినా మా వంతు వారి కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా చాగలమర్రి మండల ప్రజలకు సవినయంగా తెలియజేస్తున్నానని నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ చల్లా నాగరాజు అన్నారు. త్వరలో భూమా కుటుంబం ఆశీస్సులతో చాగలమర్రి మండల ప్రజలకు అత్యవసర సమయాలలో అందుబాటులో చాగలమర్రి మండల పరిధిలో ఒక ఎమర్జెన్సీ వాహనాన్ని అందుబాటులోకి తీసుకొని వస్తామని ఈ సందర్భంగా మన మండల ప్రజలకు తెలియజేస్తున్నాను. ఈ వాహనం సామాన్యులకు అన్ని వర్గాల ప్రజలకు రాజకీయాలకు అతీతంగా అందుబాటులో ఉండేలా చూస్తాము. అంతే కాకుండా చాగలమరి పట్టణంలో మా దృష్టికి వచ్చిన సిసి రోడ్లు డ్రైనేజీలు , విద్యుత్ దీపాలు , ప్రజల వ్యక్తిగత సమస్యలు అన్నింటికీ చొరవ తీసుకొని చాగలమర్రి ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు మైనారిటీ నాయకులు బషీర్, కరీముల్లా టిడిపి నాయకులు శివాలయం ధర్మకర్త వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కశినేని ఓబులేసు,శంకర్ సుబ్బారావు, దాదా పీర్, అబ్దుల్లా, రాళ్ల షరీఫ్, కామిశెట్టి మధు, రామతీర్థం, రంగనాయకులు, నాగార్జున, వీర మహీంద్ర, నారాయణ, దస్తగిరి, లాల్ భాష సమ్మద్, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంవత్సరం ప్రారంభమై 18 రోజులు గడిచిన కంబదూరు మండల విద్యార్థులకు అందని యూనిఫారాలు-బ్యాగులు

**కంబదూరు జూన్ 28: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇప్పటికీ ప్రభుత్వం అందించాల్సిన విద్యా కిట్లు, బ్యాగులు, యూనిఫారాలు అందకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పాఠశాలలు పునఃప్రారంభమై 18 రోజులు గడిచినా మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్సీ)కు కూడా విద్యార్థుల కోసం పంపిణీ చేయాల్సిన సామగ్రి చేరకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.నియోజకవర్గంలోని ఇతర మండలాల్లో విద్యార్థులకు బ్యాగులు, యూనిఫారాలు పంపిణీ చేసినట్లు సమాచారం ఉన్నప్పటికీ, కంబదూరు మండలం మాత్రం ఎందుకు నిర్లక్ష్యానికి గురైందనే ప్రశ్నలు తల్లిదండ్రుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అందాల్సిన విద్యా కిట్లు ఈసారి ఆలస్యమవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలామంది విద్యార్థులు గత ఏడాది ఉపయోగించిన చినిగిన బ్యాగులు, పాత యూనిఫారాలతోనే పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు కొత్త బ్యాగులు, యూనిఫారాలు కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు క్షేత్రస్థాయిలో సకాలంలో అమలు కాకపోతే వాటి ఉద్దేశం నీరుగారిపోతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కంబదూరు మండలంలోని అన్ని పాఠశాలలకు విద్యా కిట్లు, బ్యాగులు, యూనిఫారాలు వెంటనే సరఫరా చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే



సురేంద్రబాబు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులకు అందాల్సిన సదుపాయాలు ఆలస్యం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు."విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు సకాలంలో అందితేనే వాటి ఫలితాలు కనిపిస్తాయి. ఆలస్యం విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తుంది" అని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంఈఓ ఉమాపతిని వివరణ అడగగా ఎందుకో మరి ఇలా ఆలస్యం జరిగిందని నియోజకవర్గంలో అన్ని మండలాలకు విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ జరిగిందని అయితే మండలానికి ఆలస్యంగా రావడం జరుగుతుందని తెలిపారు లు సంబంధిత అధికారులు స్పందించి తొందరగా వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## నక్కల దిన్నె లో పల్స్ పోలియో విజయవంతం

**డాక్టర్లు పి.ఓబులేసు, కావ్య మాధురి.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28 (ప్రజా జ్యోతి)**కడప జిల్లా చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏడు ఆయుస్మాన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల బూత్ లలో 0–5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు నక్కల దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి ఓబులేసు, డాక్టర్ పి. కావ్య మాధురి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ. ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని గ్రామాలలో పల్స్ పోలియో విజయవంతం అయిందన్నారు. అల్లాడుపల్లె ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ లో బద్వేలు డిప్యూటీ డి.యం. హెచ్ ఓ డాక్టర్ మల్లేష్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారని డాక్టర్ పి. ఓబులేసు తెలియజేశారు. పిహెచ్ సి పరిదిలో డాక్టర్ పి.ఓబులేసు అన్ని పోలియో కేంద్రాలు పర్యవేక్షిస్తూ కుందూనది పరిసరాల్లో పని చేస్తున్న వారి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. డాక్టర్ పి. కావ్య మాధురి ఎన్.అనంతపురం , యన్. ఒబాయపల్లె పోలియో కేంద్రాలలో చంటి బిడ్డలకు పోలియో చుక్కలు వేశారు. ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య ఎనిమిది పోలియో కేంద్రాల పర్యవేక్షణ చేస్తూ ఎక్కడ పోలియో సిబ్బందికీ ఇబ్బంది కలగకుండా చూశారని తెలిపారు. అలాగే సూపర్ వైజర్స్ ప్రసాద్, భవానీ, రూట్ సూపర్ వైజర్స్ గా పని చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో యం ఎల్ హెచ్ పి లు కీర్తి, పర్వాట్ అంజుం, రాజ రాజేశ్వరి, సుమలత, శివమ్మ, ఉషా,నీలావతి, ఎ ఎన్ యం లు ఆరోగ్య మేరీ, లక్ష్మీ, కీర్తిదాయనీ. చంద్రకళ, శశిరాణి,అంజనమ్మ, సింధు.మరియు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.

## కంబదూరు మండలంలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

**5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు -- తల్లిదండ్రుల విశేష స్పందనలి**



**కంబదూరు జూన్ 28:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు మండల పరిధిలోని 43 గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలనే ప్రభుత్వ లక్ష్యంతో అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఆయాలు గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులను పోలియో కేంద్రాలకు తీసుకువచ్చారు. దీంతో ఉదయం నుంచే తల్లిదండ్రులు తమ చిన్నారులతో కేంద్రాలకు చేరుకుని పోలియో చుక్కలు వేయించడంతో కార్యక్రమం విజయవంతమైంది.మండలంలోని కొత్త ఐపార్సపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో తెదేపా యువ నాయకులు బిల్లెల్లే ప్రభాకర్, గోవింద నాయక్, బోయ నవీన్ పాల్గొని పోలియో చుక్కల ప్రాముఖ్యతను వివరించారు. అంగన్వాడీ కార్యకర్త బిల్లెల్లే గంగరత్నమ్మ, ఆయా కామాక్షి, ఆశా వర్కర్ లక్ష్మీదేవి సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## 44 ఏళ్ల జ్ఞాపకాల్లో ఆ "పూర్వ" విద్యార్థుల ఆత్మీయ కలయిక





**గుంతకల్లు జూన్ 28 (ప్రజా జ్యోతి):** ఆత్మీయ సమ్మేళన కొమ్మలపై ఆశతో వాలగా వసంత కాల కోయిలలై -కమ్మని గాని లహరి వినిపించగా ప్రత్యేకమైన పునః కలయిక గుంతకల్లు పట్టణంలో ఎస్ జె పి ఉన్నంత పాఠశాల 44 ఏళ్ల జ్ఞాపకాల్లో ఆ "పూర్వ" విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం నిర్వహించారు. 44 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజుల ను గుర్తు చేసుకున్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం కు నాటి ఉపాధ్యాయులైన అశ్వర్థ నారాయణ, జయ చంద్రనాథ్ విచ్చేశారు. సదరు కార్యక్రమం విజయవంతం కావడానికి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అభినందనీయం. సదరు కార్యక్రమం నిర్వహించడంలో ప్రధాన పాత్ర వహించిన మహబూబ్ బాషా, చాంద్ భాష, వీరబద్రి స్వామి, సెక్షావలి, గులాం హుస్సేన్, యుగంధర్ బాబు, రాజేంద్ర ప్రసాద్, నాసిర్ హుస్సేన్, లక్ష్మీ ప్రసాద్, హనుమంతు, వెంకటరత్నం, ఎస్ ఏ హాఫీస్, వేణుగోపాల్, బ్రహ్మానంద రెడ్డి, కొండేటి రమేష్, నాగరాజు, గోవిందు, మల్లయ్య, రవుఫ్, జిఎం భాష, రావు సుందర్, ఈశ్వర్, ఎం బద్రీనాథ్, మోహన్, రానోజీరావు తదితరులతో పాటు నాటి మహిళా విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రజలలో సామాజిక చైతన్యం కలిగించే వారు జర్నలిస్టులు. జర్నలిస్టుల పునశ్చరణ తరగతుల ముగింపు సభలో మంత్రి నిమ్మల రామానాయుడు





**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.జూన్ 28.** సమాజ హితం కోరి పని చేసే పవిత్రమైన వృత్తి జర్నలిజం అని ప్రజలలో సామాజిక చైతన్యం కలిగించే వారు జర్నలిస్టులని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సి అర్ అకాడమీ పాలకొల్లు లో కిరాణా మర్చంట్ అసోసియేషన్ భవనం నందు రెండు రోజులు పాటు నిర్వహించిన గ్రామీణ విలేకరుల ప్రజలలో సామాజిక చైతన్యం కలిగించే వారు జర్నలిస్టులు. జర్నలిస్టుల పునశ్చరణ తరగతుల ముగింపు సభలో మంత్రి నిమ్మల రామానాయుడు. పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 28. సమాజ హితం కోరి పని చేసే పవిత్రమైన వృత్తి జర్నలిజం అని ప్రజలలో సామాజిక చైతన్యం కలిగించే వారు జర్నలిస్టులని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సి అర్ మీడియా అకాడమీ పాలకొల్లు లో కిరాణా మర్చంట్ అసోసియేషన్ భవనం నందు రెండు రోజులు పాటు నిర్వహించిన గ్రామీణ విలేకరుల పునశ్చరణ తరగతుల ముగింపు సందర్భంగా ఆదివారం జరిగిన ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ జర్నలిస్టులు వృత్తి నైపుణ్యంతో పాటు జర్నలిజం పరిజ్ఞానం ఎప్పటికప్పుడు పెంపొందించుకోవాలని అన్నారు. జర్నలిజం ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుందని వివిధ అంశాలతో కూడిన సమాచారం ఏ రోజుకారోజు ప్రజలకు అందిస్తుందని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారధిగా పనిచేస్తారని ప్రభుత్వము, మంచి పనులు చేస్తే చక్కటి ప్రోత్సాహం అందిస్తారని అదే ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల లో లోపాలు ఉంటే ప్రజల తరపున హెచ్చరిస్తుంటారని అన్నారు జర్నలిస్టులు అభివృద్ధికి ఆటంకం కలిగించే అవినీతి అక్రమాలను వెలికి తీస్తారని బోఫోర్స్ కుంబకోణం హర్షద్ మెహతా కుంభకోణము వెలుగులోకి తెచ్చింది మీడియా రంగమేనని పేర్కొన్నారు. పాత్రికేయ వృత్తిలోని మరిన్ని మెలకువలను గ్రామ ప్రాంతాల జర్నలిస్టుకు తెలియజేస్తూ వారిలోని నైపుణ్యాన్ని పెంచడానికి పునశ్చరణ తరగతులను ఏర్పాటు చేసిన సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ను మంత్రి అభినందించారు. సీనియర్ జర్నలిస్ట్ దూసనపూడి సోమ సుందర్ ను మంత్రి రామానాయుడు సత్కరించారు. జిల్లాలోని వివిధ పట్టణాలు మండలాల నుండి వచ్చి గ్రామీణ విలేఖరుల పునశ్చరణ తరగతులలో పాల్గొన్న జర్నలిస్టులకు ప్రశంసా పత్రాలను జర్నలిజం పుస్తకాలను మంత్రి నిమ్మల అంద చేశారు.

## పోలియో చుక్కలు పిల్లలపాలిటి అమృత గుళికలు అర్హులైన మీ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగిమళ్ల రంగారెడ్డి.



**రాయచోటి జూన్ 28 ప్రజాజ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి ఏరియా ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగిమళ్ల రంగారెడ్డి పాల్గొని పిల్లకు పోలియో చుక్కలువేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ గతంలో తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడంవల్ల పల్స్ పోలియో చుక్కలు వేయించని పిల్లల్లో పోలియో కారణంగా వికలాంగత్వం వచ్చిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రి సద్వినియోగం చేసుకుని తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.దివ్యాంగ కుటుంబాలకు ప్రస్తుతం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా సహాయ సహకారాలు అందిస్తోందని చెప్పారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం లభించే హక్కులు, సంక్షేమ పథకాల గురించి సంఘాల నాయకులు, దివ్యాంగులు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని కోరారు.చివరగా, పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు, వైద్య సిబ్బందికి, దివ్యాంగ సంఘాల నాయకులకు, సాటి దివ్యాంగులకు రంగారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి ఎమ్మెల్యే సత్యప్రభ

--ఉత్తరకంచిలో పల్స్ పోలియో శిబిరం ప్రారంభం

--చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే సత్యప్రభ



**కాకినాడ జిల్లా జూన్ 28 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పిలుపునిచ్చారు.మండలంలోని ఉత్తరకంచి గ్రామంలో ఆదివారం పెద్దిపాలెం పీహెచ్సీ వైద్యాధికారి కొండేపూడి యశస్వి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా 0--5 సంవత్సరాల చిన్నారులకు ఎమ్మెల్యే స్వయంగా పోలియో చుక్కలు వేసి,అనంతరం బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే లక్కీ డిప్ కార్యక్రమం కూడా నిర్వహించారు. దేశవ్యాప్తంగా పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 49 లక్షల మంది చిన్నారుల కోసం 29 వేల బూత్‌లను వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబీ, ఉత్తరకంచి తాజా మాజీ సర్పంచ్ మంతెన వెంకటరమణ సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, ఒమ్మంగి పిఏసిఎస్ అధ్యక్షుడు సత్యం శెట్టి సీతారాం, నాయకులు పొన్నగంటి వీర్రాజు,శీరం శ్రీను,హెల్త్ సూపర్వైజర్ రామిశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ట్రిపుల్ ఐటీ ఐటీ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన గ్రామీణ యువకుడు



**సుండుపల్లె జూన్ 28 ప్రజా జ్యోతి** వైఎస్సార్ కడప జిల్లా,టి సుండుపల్లి మండలం రామవాండ్లపల్లి గ్రామానికి చెందిన రెడ్డిచెర్ల శ్రీనివాసులు, రెడ్డిచెర్ల జ్ఞానయ్య గారి కుమారుడు, ఆంధ్ర ప్రదేశ్ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ( ట్రిపుల్ ఐటీ అర్జీ యు కేటి ) నిర్వహించిన 6వ స్నాతకోత్సవంలో, 2021--2023 విద్యా సంవత్సరానికి చెందిన ఎం.టెక్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఁ మెషిన్ లెర్నింగ్) విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ గౌరవం ఆయన విద్యా ప్రస్థానంలో మరో మైలురాయి గా నిలిచింది. శ్రీనివాసులు తన విద్యాభ్యాసాన్ని లిలగిశెట్టి వారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీ జిహెచ్ఎస్ )లిలో ప్రారంభించి పదో తరగతిలో స్కూల్ టాపర్గా నిలిచారు. అనంతరం ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచి, జేఎన్టీయూ కాకినాడ పరిధిలో బీటెక్ పూర్తి చేసి కాలేజ్ టాపర్గా నిలిచారు. తరువాత ఏపీ ట్రిపుల్ ఐటీ ఆర్కే వ్యాలీ లో ఎం.టెక్ ( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ మిషన్ లర్నింగ్ ) (2021--2023 బ్యాచ్) పూర్తి చేసి గోల్డ్ మెడల్ అందుకున్నారు.విద్యారంగంతో పాటు పోటీ పరీక్షల్లో కూడా విశేష ప్రతిభ కనబరిచిన శ్రీనివాసులు ఏపీ పీజీఈసిఈటి లో రాష్ట్ర 9వ ర్యాంక్, గేట్ లో ఆల్ ఇండియా ర్యాంక్ 5000 లోపు, యుజిసి ఎన్ఈటిలో 87 పర్సంటైల్, అలాగే ఏపీ సెట్, ఏపీ ఆర్ ఈసెట్ అర్హత సాధించడంతో పాటు ఏపీ ఎడ్ సెట్ లో రాష్ట్ర 87వ ర్యాంక్ను పొందారు. ఐటీ రంగంలో యువ పారిశ్రామిక వేత్తగా కొనసాగుతూ ఐదుకు పైగా రియల్‌టైమ్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు అభివృద్ధి చేశారు. ఒక చిన్న గ్రామం నుంచి ప్రారంభమైన ఆయన ప్రయాణం నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తూ, కష్టపడి పనిచేస్తే, నిరంతర సాధనతో ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని నిరూపిస్తోంది, శ్రీనివాసులును చిన్నగొల్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామా జయచంద్ర అభినందనలు తెలిపారు.

## ఘనంగా సోమిరెడ్డిపల్లె మొహర్రం ఉత్సవాలు



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూన్ 28** మండలంలో ని సోమిరెడ్డిపల్లి గ్రామంలో మొహర్రం ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.మూడు రోజుల పాటు పీర్ల గ్రామోత్సవం నిర్వహించారు.భక్తులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భాజా భజంత్రీలతో పీర్లను గ్రామ వీధుల్లో ఊరేగిస్తు గ్రామమంతా ఆధ్యాత్మికత ఉట్టిపడేలాగా వాతావరణం ఉన్నది. ఆదివారం చివరి రోజు ఢౌసండ్ ఢౌసండ్ అంటూ అగ్ని ప్రవేశం చేశారు. భక్తులందరూ స్వామివారికి ప్రసాదంగా బొరుగులు, చక్కెర, పూలు, చల్లారు. వద్దె రాజుల కులస్తులు గుండంతవ్వారు. స్వామివారు ఏటికి వెళ్లే సమయం తరువాత ఎత్తపు కులస్తుల వారు గుండం పూర్చి ఈ ఉత్సవాలకు ముగింపు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుల మతాలకతీతంగా ఘనంగా మొహరం వేడుకలు నిర్వహించుకున్నారు.

## రామాపురంలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

**లక్ష్యం 2,535 మంది చిన్నారులు 2,475 మందికి పోలియో చుక్కలు**



**రామాపురం, జూన్ 28 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని అన్ని పోలియో కేంద్రాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.మండలంలో మొత్తం 2,535 మంది ఐదేళ్లలోపు చిన్నారులు లక్ష్యంగా ఉండగా, తొలి రోజు 2,475 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా 97.6 శాతం లక్ష్యాన్ని అధికారులు సాధించారు. మిగిలిన చిన్నారులకు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు వైద్యాధికారి తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ఎంతో కీలకమని చెప్పారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిస్తాం.

**శాశ్వతంగా పోలియో నిర్మూలనే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయం**

**గాజుల ఖాదర్బాషా**

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**



**రాయచోటి జూన్ 28 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలన్నదే చంద్రబాబు నాయుడు ధ్యేయమని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.ఆదివారం నాడు స్థానిక శారద ఎయిడెడ్ పాఠశాల నందు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటుచేసిన పోలియో కేంద్రంలో మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలతో ఐదుసంవత్సరముల లోపు పిల్లలకు పోలియో చుక్కలు గాజుల ఖాదర్ భాష వేయడం జరిగింది. ఈ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో 49.90 లక్షల పిల్లలకు పోలియో డ్రాప్స్ వేయుటకు 29.90 లక్షల పోలియో కేంద్రాలను తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని 1.39 లక్షల సిబ్బంది నీపోలియో డ్రాప్స్ వేయుటకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో డ్రాప్స్ వేసుకొని పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు

## భక్తిశ్రద్ధలతో జియారత్ వేడుకలు.......

**పాతేఃహాలు చేస్తున్న దృశ్యం.....**



**చాగలమర్రి , జూన్ 28( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలో 12 రోజుల పాటు నిర్వహించిన మొహరం వేడుకలు ఆదివారం నిర్వహించిన జియారత్‌తో ముగిసాయి. చిన్నమకానం వీధిలోని పీర్లచావిడిలో కొలువు దీరిన శ్రీ లాల్‌స్వామీ పది రోజుల పాటు భక్తులతో విశేష పూజలు అందుకున్నారు. అనంతరం చివరి రోజైన ఆదివారం స్వామీ వారికి ప్రత్యేక ప్రార్ధనలు,పాతేఃహాలు నిర్వహించి జియారత్ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు చక్రం షబ్బీర్,ఉపాధ్యక్షుడు ఇబ్రహీం,ప్రధాన కార్యదర్శి షఫి,ట్రెజరర్ రఫి,సంయుక్త కార్యదర్శి జైలాబ్దీన్,సభ్యులు షంషీర్,మాలిక్‌భాష తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ముదునూరి రూ.20 వేల ఆర్థిక సాయం

**రాచపల్లిలో వివాహా వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన మురళీ కృష్ణంరాజు**



**కాకినాడ జిల్లా జూన్ 28(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ప్రత్తిపాడు నియోజకవర్గంలోని రాచపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన భీమవరపు సత్తిబాబు కుమార్తె భవాని వివాహ వేడుకకు వైసీపీ నాయకుడు,నరసాపురం పార్లమెంటు పరిశీలకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు హాజరయ్యారు.వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తూ పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల ఉపాధ్యక్షుడు కిల్లాడి బాబ్జి,కోలా తాతబాబు,కోన బాబ్జి,గొనగాని రామకృష్ణ,భీమవరపు కుటుంబ సభ్యులు,పార్టీ నాయకులు కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.



మెగా క్రికెట్ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన చిమిడిపల్లి గ్రామ క్రికెట్ యువ జట్టుకు క్రికెట్ కప్పుతో పాటు 30.వేల రూపాయల నగదు బహుమతి అందజేసిన మాజీ సర్పంచ్ బిమలమ్మ. అరకు అరకు పార్లమెంట్ ప్రతినిధి రాధిక. ఇటోరియ సంస్థ ప్రతినిధి. అనంతగిరి మండలం. జూన్ 28. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం భీం పోలు పంచాయితీ భీం పోలుగ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఈశ్వరరావు.మాదలకన్నయ్య.మాదల సింహాద్రి ఆధ్వర్యంలో నెలరోజుల పాటు జరిగిన సమ్మర్ మెగా క్రికెట్ టోర్నమెంట్లో 60. క్రికెట్ జట్లు పాల్గొనగా చివరి రోజు అయిన ఆదివారం నాడు జరిగిన క్రికెట్ పోటీలో చీమిడిపల్లి.ఎగువ శోభ. గ్రామాల జట్లు పాల్గొనగా చిమిడిపల్లి గ్రామ యువ జట్టు మొదటి స్థానం. కైవాసం చేసుకోగా క్రికెట్ కప్పుతో పాటు 30.వేల రూపాయల నగదు. అదేవిధంగారెండో స్థానంలో ఎగువ శోభ నిలువగా పదిహేను వేల రూపాయలు నగదు మెడల్స్ ను సర్పంచ్ బీమలమ్మ. అరకుపార్లమెంట్ ప్రతినిధి రాధిక. ఇటోరియ సంస్థ ప్రతినిధి తదితరులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ఇటోరియ సంస్థ మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఈశ్వరరావు. కన్నయ్య మాదల సింహాద్రి. సహకారంతో జరిగింది.

## పోలియో పై నిరంతరం విజయం సాధిస్తున్నాం.

**ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ.**



**పోడూరు. / పాలకొల్లు ప్రజాజ్యోతి జూన్ 28.** పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా పోడూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ. పల్స్ ఫోలియో చుక్కలను చిన్నారులకు వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ పల్స్ ఫోలియో చుక్కలు వెయ్యటం వలన పోలియో పై నిరంతరం విజయం సాధిస్తున్నామన్నారు. భారత దేశంలో పోలియో లేదని పోలియో రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని అన్నారు. కొన్ని దేశాలు లో పోలియో ఉండుట వలన మరల మన దేశంలో రాకుండా పిల్లలుకు రక్షణ కల్పించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పల్స్ పోలియో నిర్వహిస్తున్నామని తెలిపారు పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దటంలో ప్రజలు తోడ్పడాలని అని పితాని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాడి సుప్రజ, డా శ్రీ వాసవి మండల తెలుగుదేశం అధ్యక్షులు రుద్రరాజు రమేష్ బాబు, తెలుగు దేశం జిల్లా నాయకులు రుద్రరాజు రవి రాజు పోడూరు గ్రామ అధ్యక్షులు బొంతు కాశి విశ్వనాథం మాజీ ఆసుపత్రి అభివృద్ధి సంఘం అధ్యక్షులు రుద్రరాజు సుజాత సహకార సంఘం అధ్యక్షులు డి పురుషోత్తముడు మాజీ గ్రామ ఉప సర్పంచ్ రామకృష్ణ కూటమి నాయకులు మరియు సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె బి కె ఎస్ రమేష్ రెడ్డి ఆరోగ్య విస్తరణ అధికారి జె సత్యనారాయణ పాల్గొన్నారు.

## చిన్నారుల భవిష్యత్తుకు రక్షణ కవచం పల్స్ పోలియో: వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి



**గుంతకల్లు జూన్ 28 (ప్రజా జ్యోతి):** చిన్నారుల భవిష్యత్తుకు రక్షణ కవచం పల్స్ పోలియో అని ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆదివారం పట్టణంలోని లోటరీ స్కూల్ జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న వైస్సార్సీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి పాల్గొని చిన్నారులకు పోలీసులు వేశారు. అనంతరం నైరుతి రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు రక్షణ కవచం పల్స్ పోలియో. పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యతని తెలిప్యారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని. పల్స్ పోలియో పిల్లలకు ఆరోగ్యకరమైన జీవితం అందిస్తున్నారు. రెండు చుక్కల మందుతో పోలియో కు చెక్ పెడదాం..పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. వారితో పాటు వైఎస్ఆర్ టీ యు జిల్లా కార్యదర్శి డ్యామ్ వాలి, సీనియర్ నాయకులు కాకర్ల నాగేశ్వరావు, రాధాకృష్ణ, రాము, వాలింటీర్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు పవన్,యూత్ వింగ్ పట్టణ కార్యదర్శి చిన్న,సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉత్సాహంగా పల్స్ పోలియో..

**పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం.......**





**చాగలమర్రి , జూన్ 28( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండలం వ్యాప్తంగా గ్రామాల్లో పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమైంది. చాగలమర్రి పట్టణంలోని పాతబస్టాండులోని చెన్నకేశవస్వామీ ఆలయంలోని పల్స్‌పోలియో కేంద్రంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌భాష,వైద్యురాలు ప్రత్యూషలు,బసవన్నకట్ట వీధిలోని పగలియోకేంద్రంలో నంద్యాల పార్లమెంటరీ బిసి సెల్ స్పోక్‌పర్సన్ పర్సన్ సల్లా నాగరాజు యాదవ్ లుచిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. అనంతరం వైద్యురాలు ప్రత్యూష మాట్లాడుతూ స్థానిక పిహెచ్‌సి పరధిలోని 32 పోలియో కేంద్రాల్లో 5556 మంది 0-5 సంవత్సరాల లోపు చిన్నారులకు గాను 5,354 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. మిగతా వారికి 29,30 తేదీలలో ఆరోగ్య,ఆశా కార్యకర్తలు ఇళ్ళ వద్దకు వెళ్ళి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. అలాగే స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కేంద్రాన్ని తహసీల్దారు పణీంద్రుడు సందర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మౌళాలి,కొలిమి హుసేన్ వల్లి,షరీఫ్, హనీఫ్, రాజేంద్ర, హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి,సూపర్‌వైజర్ సారమ్మ,హెల్త్ అసిస్టెంట్ మనోహర్, ఎంఎల్‌హెచ్‌పిలు ఆరోగ్య,అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారుమూరి సునీల్ కుమార్ విడుదల కావాలని మోకాళ్ళపై మెట్లు ఎక్కి ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎంసీ మీడియా అధినేత మిధిన్



**తాళ్లపూడి,జూన్ 28, ప్రజాజ్యోతి న్యూస్** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ ను అక్రమంగా అరెస్ట్ కు ఆదివారంతో 11 రోజులు గడుస్తున్నా నేపథ్యంలోఆయన జైలు నుండి పూర్తి ఆయురారోగ్యాలతో త్వరగా విడుదల కావాలని ఆకాంక్షిస్తూ ఎంసీ మీడియా అధినేత మిధిన్ చక్రవర్తి తండ్రి కరుటూరి బాలస్వామి,మరియు ఆయన సోదరుడు శ్రవణ్ కుమార్ తల్లి జయలక్ష్మి తో కుటుంబ సమేతంగా కలిసి గౌరీపట్నం క్యాథలిక్స్ చర్చి నందు కొండపైకి మెట్లమీద మోకాళ్ళతో నడుచుకుంటూ ఆయనకు సంఘీభావం తెలియచేసారు. ఇలాంటి అరెస్ట్‌లు ఎవ్వరిని భయపెట్టలేవని ఆయన త్వరగా జైలు నుండి విడుదల అవ్వాలని తరువాత మళ్లీ అదే ఆలయమందు మోకాళ్లపై మళ్లీ మొక్కు తీర్చుకుంటామని తెలియచేసారు

## ఆటో కార్మికులను రోడ్డు పాలు చేసే రాపిడ్ యాప్ ను రద్దు చేయాలి.. సీఐటీయూ

**వైట్ బోర్డు కు ప్యాసింజర్ తోలే పర్మిషన్ ఎవరు ఇచ్చారు: సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు**



**గుంతకల్లు జూన్ 28 (ప్రజా జ్యోతి):** ఆటో కార్మికులను రోడ్డు పాలు చేసే రాపిడ్ యాప్ ను రద్దు చేయాలి.. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు,ఆటో యూనియన్ శివ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ఎలాంటి ఉపాధి లేక చాలామంది చదువుకున్న నిరుద్యోగులు ఆటో తోల కుండా కుటుంబాలు తో జీవనం కొనసాగిస్తున్నారు. కానీ రాపిడ్ అని భూతం ఆటో డ్రైవర్ పాలిట శాపంగా మారింది. ఎలాంటి పర్మిషన్ లేకుండా బైక్ ర్యాపిడ్ ప్రారంభించారు అసలు వైట్ బోర్డు కు ప్యాసింజర్ తోలే పర్మిషన్ ఎవరు ఇచ్చారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇలా ప్యాసింజర్లు ఎక్కించు కోవడం ప్రమాదకరం. ప్యాసిం జర్లు కూడా భద్రత ఉండదు. రాపిడ్ యాప్ వల్ల నష్టాలే తప్ప లాభం ఉండదు ఎందు కంటే బండి మనది శ్రమ మనది పెట్రోలు మనది కానీ కమిషన్ మాత్రం వానికి ఇవ్వాలి. ఎంత అన్యాయం అందుకే ఇలాంటి యాప్లు రద్దుచేసి ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. ఇప్పటికే ఉచిత బస్సులు ఏర్పాటు చేయడం వల్ల ఆటో కార్మికులు రోడ్డు పాలు అయ్యారు మరి ఇలాంటి యాప్ల వల్ల కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుంది. అధికారు లు ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ యాప్ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కాలంలో పాల్గొన్నవారు. సుంకన్న, ధన, భాషా, బాల, సాంబ హుస్సేన్, మోహన్,నజీర్ పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండే చుక్కలు దేశాయ్ గురురాజారావు



**నందవరం జూన్ 28(ప్రజాజ్యోతి ) :**మండల కేంద్రంయైన నందవరంలొని పీహెచ్ ( ప్రాథమిక అరోగ్య కేంద్రం) డాక్టర్ రేవతి అధ్వర్యంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టి జిల్లా అధికార ప్రతినిది గురురాజ్ దేశాయ్. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు పోలియో నివారణ కోసం బిజెపి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్టంలోని కూటమి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని తెలియచేశారు. పీహెచ్ అధ్వర్యంలో మండలంలో దాదాపుగా 33 బూత్ లను ఏర్పాటు చేసి 7234 మంది పసిపిల్లలకు పోలియో చుక్కలు వెయ్యడం జరుగుతోందని అలాగే రేపటినుండి మండలం లోని అన్నిగ్రామాలకు ఇంటింటా పీహెచ్ సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, స్థానిక ప్రజలు, బిజెపి నాయకులు కే శివ, బిజెపి మైనారిటి నాయకులు అబ్దుల్, దానియేలు, ారీజ చైర్మన్ పి శివ మరియు సొషల్ మీడియ కన్వినర్ దండు వీరేష్ పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జూన్ 22 (ప్రజా జ్యోతి):** ఐదేళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పోలియో నిర్మూలనలో మనం అందరు భాగస్వామ్యం కావాలని పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

# రైతులకు ధాన్యం నగదు ఎప్పుడు

**మహబూబ్ నగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన భాగంగా, రైతులకు లబ్ధి చేకూర్చాలని లక్ష్యంతో ఒక ప్రక్క ఐకెపి కేంద్రాలు, మరొక పక్క సొసైటీ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి, సకాలంలో డబ్బులు అందించి రైతులకు లబ్ధి చేకూరాలని లక్ష్యంతో కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేశారు. ధాన్యం రైతు కొనుగోలు కేంద్రాల్లో పోసిన నాటి నుండి నేటి వరకు అనేక విధాలుగా కష్టపడి కాంటాలు పెట్టి, లారీలలో లోడ్ చేసి, మిల్లుల్లో దిగుమతి చేశారు. నెలలు గడిచిన ధాన్యం నగదు రాకపోవడంతో రైతులు అనేక బాధలు పడుతున్నారు. మండలం లో మొత్తం 17 ఐకెపి కేంద్రాలు, 11 సహకార సొసైటీల ద్వారా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ధాన్యం అమ్మకాలు చేశారు. దీనిలో 17 ఐకెపి కేంద్రాల ద్వారా 2,60,780 క్వింటాల ధాన్యా న్ని సుమారు 3785 మంది రైతుల ద్వారా మిల్లులలో కొనుగోలు చేశారు. తుంగతుర్తి రైతు సేవ సహకార సొసైటీ 11 సెంటర్ల ద్వారా సుమారు, 3000 మంది రైతుల గాను, 500 రైతుల పైచిలుకు ధాన్యం బిల్లుల కోసం మిల్లుల చుట్టూ తిరుగుతున్నామని, సొసైటీ అధికారి పేర్కొన్నారు.ఐకెపి సెంటర్ల ద్వారా ప్రస్తుతం 3000 మందికి రైతులకు ధాన్యం అమ్మకాలపై డబ్బులు అందించినట్లు ఐకెపి ఎపిఎం యాదమ్మ తెలిపారు. 785 మంది రైతులకు, నెల రోజులు గడిచినప్పటికీ, నేటికి నగదు అందలేదని, అకౌంట్లో బిల్లులు పడలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం సీజన్ స్టార్ట్ అయినప్పటికీ, ఒక ప్రక్క విత్తనాలు మరొక ప్రక్క యూరియా, డిఏపి అవసరాలు ఉండగా, సమయానికి ప్రభుత్వం డబ్బులు పంపిణీ చేయలేదని, మాకు అప్పు కూడా పుడుతలేదని వివిధ గ్రామాల రైతులు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి,



సంబంధిత ఐకెపి సొసైటీ యాజమాన్యాలతో మాట్లాడి బిల్లులు వేగవంతంగా చేసి డబ్బులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు, మేధావులు, వివిధ పార్టీ నాయకులు కోరుతున్నారు.రైతు సేవ సహకార సొసైటీ ద్వారా సెంటర్ లో ధాన్యం పోసి అమ్మకం చేసి, రెండు నెలలు గడుస్తున్న నేటి వరకు కూడా నాకు డబ్బులు రాలేదు. దీనితో విత్తనాలు ,యూరియా కొనాలంటే ఇబ్బందికరంగా ఉంది. తక్షణమే అధికారులు స్పందించి, ధాన్యం బిల్లు వచ్చే విధంగా చూడాలి.ప్రస్తుతం ఈ సీజన్లో 2,60,000 785 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశాము. సుమారు 3785 మంది రైతులకు గాను 3000 రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగాయి. ఇంకా సుమారు 785 మంది రైతులకు నగదు రావాల్సి ఉంది. ఈ చెల్లింపులకు అవసరమైన అన్ని పనులను సిబ్బందితో ఆన్ లైన్ లో ఇప్పటికే పూర్తి చేయించాం. నగదును తొందరగా ఇప్పించేందుకు కృషి చేస్తున్నాము.

# 15 ఏళ్ల సమస్యకు మంత్రి పరిష్కారం

**కరీంనగర్ :** బస్సు సౌకర్యం లేని గ్రామాలకు కొత్త సర్వీసు ప్రారంభించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ చూపించారు. దీంతో ఆ మార్గంలోని గ్రామాలు.. గత 15 ఏళ్లుగా బస్సు కోసం చూస్తున్న ఎదురుచూపులు ఫలించాయి. దీంతో వారు మంత్రి అడ్లూరికి ధన్యవాదాలు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా తమ మార్గంలో బస్సు నడపాలని పలు గ్రామాల ప్రజలు కోరినా.. ఎవరూ పట్టించుకోలేదని మంత్రి అడ్లూరి తమ గోడు విని స్పందించారని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత యుగంలో ప్రజల జీవనశైలి శరవేగంగా మారిపోతున్నా.. కొన్ని మారుమూల ప్రాంతాలు మాత్రం వెనకబడిపోతూనే ఉన్నాయి. ఇప్పటికీ దేశంలోని కొన్ని ప్రాంతాలకు కరెంటు, రోడ్లు, తాగునీరు, బస్సు సౌకర్యం లేకపోవడం తీవ్ర ప్రశ్నలకు దారితీస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే అలాంటి గ్రామాలకు మౌలిక వసతుల కల్పన జరిగితే.. ఆ జనాల్లో వచ్చే ఆనందాలే వేరు. ఇలా కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్న వారి దీనస్థితిని చూసి రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, సెలబ్రిటీలు రంగంలోకి దిగి.. వారి సమస్యలను పరిష్కరిస్తున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం. తాజాగా బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. బస్సు సర్వీసు ఏర్పాటు చేసి వారి మోహాల్లో చిరునవ్వులు చిందేలా చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి వెల్గటూర్ మండల కేంద్రానికి 15 ఏళ్ల తర్వాత ఆర్టీసీ బస్సును పునరుద్ధరించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో వారికి బస్సు సౌకర్యం వచ్చింది. ఈ బస్సు సర్వీసు జగిత్యాల నుంచి ప్రారంభమై.. వయా గొల్లపల్లి, చిల్వకోడూర్, అబ్బాపూర్ మీదుగా వెల్గటూర్ వరకు గతంలో నడిచేది. కానీ ఆ బస్సు సర్వీసును రద్దు చేయడంతో ఆ మార్గంలో ఉండే గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలోనే తమకు తిరిగి బస్సు



సౌకర్యం కల్పించాలని.. గత 15 ఏళ్లుగా ఎంతోమందికి విజ్ఞప్తులు, వినతులు పెట్టుకున్నారు.ఈ క్రమంలోనే ఆయా గ్రామాల ప్రజలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కోరగా ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని వారికి తిరిగి బస్సు సౌకర్యం కల్పించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం రోజున అబ్బాపూర్ గ్రామంలో కొత్త బస్సు సర్వీసును మంత్రి అడ్లూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అడ్లూరి.. బస్సు సౌకర్యం కోసం గ్రామస్థులు చాలాసార్లు తనకు విజ్ఞప్తి చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయా గ్రామాల ప్రజల కోరిక మేరకు బస్సు సౌకర్యాన్ని తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. స్థానిక గ్రామాల ప్రజలు ఈ బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.అదే సమయంలో అబ్బాపూర్ గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా మంత్రి అడ్లూరి ప్రారంభించారు. అదే సమయంలో ఆ గ్రామంలో మూతబడిన పాఠశాల తిరిగి పునరుద్ధరించగా.. దాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. ఇక ఆ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించేందుకు తాను ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా గ్రామస్థులు కృషి చేయాలని హితవు పలికారు.

# వానా కాల్ వచ్చేస్తోంది...
# వంటా వార్పు ఎలా

**నల్గొండ:** ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికీ కిచెన్ షెడ్లు నిర్మించలేదు. దీంతో మండల వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో చెట్ల కింద వంట చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 57 ప్రభుత్వ విద్యాలయాలు ఉండగా అం దులో 4,000 వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టడానికి అవసరమైన మౌలిక వసతులు అనేక పాఠశాలలో ఇప్పటివరకు కల్పించలేదని విద్యార్థుల తల్లిదండ్రులు, వంట వండి పెట్టే ఏజెన్సీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక పాఠశాలల్లో నీటి వసతి లేదని, చాలా చోట్ల కిచెన్ షెడ్లు లేవని , దీనితో పాఠశాలల ఆవరణలో వరండాలు, చెట్ల కింద వంట చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు.స్మార్ట్ క్లాస్‌రూమ్స్ గురించి మాట్లాడుతున్న ఈ రోజుల్లో, ఇంకా వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారుల మధ్యాహ్న భోజనం చెట్ల కిందే వండుతున్నారు. వర్షం వస్తే వంట ఆగిపోతుంది.. పిల్లలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.చాలాచోట్ల నీటి వసతి లేని చోట వ్యవసాయ బావుల నుండి, సమీపంలోని ఇండ్ల నుండి నీళ్లు తెచ్చుకుంటున్నారు. వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు వంటకి పెద్దగా ఇబ్బంది లేనప్పటికీ వర్షాకాలంలో తాము వంట చేయడానికి తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి



ఏర్పడిందని చెబుతున్నారు. మధ్యాహ్న భోజనం వండి పెట్టడానికి అవసరమైన వంట చెరుకు నిల్వ చేయడం, సామాగ్రి నిలువ చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలు కురిసే జులై, ఆగస్టు నెలలో వంట చేయడం తమకు పెద్ద తంటగా మారిందని వాపోతున్నారు.ఇక అధిక సంఖ్యలో విద్యార్థులు చదువుతున్న హైస్కూళ్ళు, కొన్ని ప్రాథమిక పాఠశాలలో కిచెన్ షెడ్లు, డైనింగ్ హాళ్లు లేకపోవడంతో విద్యార్థులు భోజనం చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. వందల మంది విద్యార్థులు ఒకేసారి భోజనం చేయడానికి అనువైన వసతి లేక తరగతి గదుల్లో, పాఠశాల ఆవరణ చెట్ల కింద భోజనం చేస్తున్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో డైనింగ్ హాళ్లను నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించగా చాలా చోట్ల పనులు చేపట్టి అసంపూర్తిగా వదిలేశారు.ఇక ఇదే తరహాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కిచెన్ షెడ్ నిర్మాణం ప్రారంభించినప్పటికీ చాలా చోట్ల నిర్మించలేదు. దీనితో ఈ విద్యా సంవత్సరంలో కూడా పాత పద్ధతిలో చెట్ల కింద వంట చేయాల్సిన పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రతి పాఠశాలలో కిచెన్ షెడ్డు, డైనింగ్ హాల్ నిర్మించి, నీటి వసతి కల్పించాలని కోరుతున్నారు.కేసముద్రం మండలంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ షెడ్లు, డైనింగ్ హాళ్లు లేక మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ ఇబ్బందిగా మారింది. వర్షాకాలంలో వంట సిబ్బంది చెట్ల కింద వంట చేయాల్సి వస్తుండగా, విద్యార్థులు తరగతి గదుల్లో లేదా ఆవరణలో భోజనం చేస్తున్నారు. నీటి వసతి లేకపోవడం సమస్యను మరింత పెంచుతోంది.

## రెండు చుక్కలతోనే నిండు జీవితానికి పునాది: కణితి మధు

ఎటపాకలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



**ఎటపాక, జూన్ 28 (ప్రజాజ్యోతి):**పోలియో రహిత భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు పిలుపునిచ్చారు. ఆదివారం ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని ఆయన సందర్శించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కణితి మధు మాట్లాడుతూ, "రెండు చుక్కలు.. నిండు జీవితానికి పునాది" అని పేర్కొన్నారు. ఐదేళ్ల లోపు వయసున్న ప్రతి ఒక్క చిన్నారికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సమాజం నుండి పోలియో మహమ్మారిని పూర్తిగా తరిమికొట్టేందుకు ప్రభుత్వం, ఆరోగ్య శాఖ చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే మన అందరి కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చాగలమర్రి లో పల్స్ పోలియో విజయవంతం..........



**చాగలమర్రి , జూన్ 28( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలో పల్స్ పోలియో సందర్భంగా నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు , టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు, ప్రభుత్వ ప్రాథమిక మెయిన్ పాఠశాల మరియు ఆర్.సి.యం పాఠశాల ఆవరణాలలో 7, 8, 9, 10 వార్డులకు సంబంధించి ఐదేళ్లలోపు పిల్లలకి పోలియో చుక్కలు వేపించే కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ పోలియో బా పడకుండా పోలియో చుక్కలు వేయిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు బషీర్ , నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కశినేని ఓబులేసు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, టిడిపి నాయకులు అబ్దుల్లా, కృష్ణయ్య, మోహన్ కృష్ణ , తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ నుంచి ప్రభుత్వ బడుల బాట..

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలలపై ఈ విద్యా సంవత్సరంలో తల్లిదండ్రుల విశ్వాసం గణనీయంగా పెరిగినట్లు కనిపిస్తోంది. గతంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యార్థులు వెళ్లడం సాధారణంగా కనిపించేది. అయితే ఈసారి పరిస్థితి భిన్నంగా మారింది. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం విద్యారంగంలో కొత్త మార్పుకు సంకేతంగా భావిస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారం లక్షకు పైగా విద్యార్థులు ప్రభుత్వ బడులను ఎంచుకున్నట్లు తెలుస్తోంది.ఈ చేరికల పెరుగుదలకు ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలు ప్రధాన కారణంగా నిలిచాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా 'బడి పిలుస్తోంది కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం వల్ల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగిందని అభిప్రాయపడుతున్నారు. పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన బోధన గురించి ప్రజలకు వివరించడం కూడా సానుకూల ఫలితాలను ఇచ్చిందని చెబుతున్నారు.అంతేకాకుండా 'మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ నిర్వహించడం ద్వారా తల్లిదండ్రులను పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను చేశారు. పిల్లల చదువు, పాఠశాల నిర్వహణ, అవసరమైన వసతులపై నేరుగా అభిప్రాయాలు తెలుసుకోవడం వల్ల పరస్పర నమ్మకం పెరిగింది. ఈ విధానం ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజల్లో మంచి అభిప్రాయాన్ని తీసుకువచ్చిందని అధికారులు భావిస్తున్నారు.ఇక ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న ఫీజులు కూడా చాలా కుటుంబాలకు భారంగా మారుతున్నాయి. దీంతో నాణ్యమైన విద్యతో పాటు తక్కువ ఆర్థిక భారం ఉండే ప్రభుత్వ పాఠశాలలను చాలా మంది తల్లిదండ్రులు ఎంచుకుంటున్నారని తెలుస్తోంది.ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన, పరీక్షల్లో మంచి ఫలితాలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు కూడా ఈ మార్పుకు కారణమయ్యాయి.ప్రభుత్వం ఉపాధ్యాయులను ప్రోత్సహించే చర్యలు కూడా తీసుకుంది. పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు సాధించిన విజయాలను విస్తృతంగా ప్రచారం చేయడం వల్ల ఉపాధ్యాయుల్లో ఉత్సాహం పెరిగిందని విద్యావర్గాలు చెబుతున్నాయి. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయి.పాఠశాలల అభివృద్ధి కోసం మరో కీలక నిర్ణయంగా 159 ప్రభుత్వ పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా అభివృద్ధి చేయడానికి ఎంపిక చేశారు. మెరుగైన తరగతి గదులు, అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక బోధనా పద్ధతులతో వీటిని తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.

మెగా క్రికెట్ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన చిమిడిపల్లి గ్రామ క్రికెట్ యువ జట్టుకు క్రికెట్ కప్పుతో పాటు 30.వేల రూపాయల నగదు బహుమతి అందజేసిన మాజీ సర్పంచ్ బిమలమ్మ. అరకు అరకు పార్లమెంట్ ప్రతినిధి రాధిక. ఇటోరియ సంస్థ ప్రతినిధి. అనంతగిరి మండలం. జూన్ 28. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం భీం పోలు పంచాయితీ భీం పోలుగ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఈశ్వరరావు.మాదలకన్నయ్య.మాదల సింహాద్రి ఆధ్వర్యంలో నెలరోజుల పాటు జరిగిన సమ్మర్ మెగా క్రికెట్ టోర్నమెంట్లో 60. క్రికెట్ జట్లు పాల్గొనగా చివరి రోజు అయిన ఆదివారం నాడు జరిగిన క్రికెట్ పోటీలో చీమిడిపల్లి.ఎగువ శోభ. గ్రామాల జట్లు పాల్గొనగా చిమిడిపల్లి గ్రామ యువ జట్టు మొదటి స్థానం. కైవాసం చేసుకోగా క్రికెట్ కప్పుతో పాటు 30.వేల రూపాయల నగదు. అదేవిధంగారెండో స్థానంలో ఎగువ శోభ నిలువగా పదిహేను వేల రూపాయలు నగదు మెడల్స్ ను సర్పంచ్ బీమలమ్మ. అరకుపార్లమెంట్ ప్రతినిధి రాధిక. ఇటోరియ సంస్థ ప్రతినిధి తదితరులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ఇటోరియ సంస్థ మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఈశ్వరరావు. కన్నయ్య మాదల సింహాద్రి. సహకారంతో జరిగింది.



## అదిరిపోయే రేంజ్‌లో ఆరంభం

దేశవ్యాప్తంగా రూపొందుతున్న ప్రతిష్టాత్మక పానిండియా చిత్రాల్లో ఎన్టీఆర్ 'డ్రాగన్' ఒకటి. 'కేజీఎఫ్' ఫేం ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఇండియా లెవల్లో భారీ అంచనాలే ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ 50శాతం పూర్తయింది. ప్రస్తుతం ఎన్టీఆర్ ఎంట్రీ సీక్వెన్స్ కోసం భారీ సెట్ల నిర్మాణం జరుగుతున్నదని సమాచారం. ఈ సీక్వెన్స్‌లో తారక్ గెటప్ కొత్తగా ఉంటుందట. ఎన్టీఆర్ అభిమానులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా ఈ లుక్‌ని ప్రశాంత్‌నీల్ డిజైన్ చేశారట. ఈ సీక్వెన్స్‌లో ఎన్టీఆర్‌తో పాటు నలభైమంది ఫైటర్స్ కూడా భాగం కానున్నారట. ఈ సీక్వెన్స్‌తో షెడ్యూల్ పూర్తవుతుందని, ఓ పాట షూట్‌తో నెక్ట్స్ షెడ్యూల్ మొదలవుతుందని ఇన్‌సైడ్ టాక్. సాధారణంగా ప్రశాంత్‌నీల్ సినిమా ఫ్రేమ్స్ అన్నీ బ్లాక్ అండ్ గ్రే షేడ్స్‌లో ఉంటాయి. కానీ ఈ సినిమాను మాత్రం ఆయన కలర్‌ఫుల్‌గా తెరకెక్కిస్తున్నారట. రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్న విషయం తెలిసిందే. రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.

# వెంకటేశ్ అలా.. కల్యాణ్‌రామ్ ఇలా..

అగ్ర హీరోలు వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కాంబినేషన్‌లో అనిల్ రావిపూడి నిర్మిస్తున్న మల్టీస్టారర్ మూవీ ఈ నెల 22న లాంఛనంగా మొదలైన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ సినిమా షూటింగ్‌ని అనిల్ రావిపూడి స్టార్ట్ చేయనున్నారు. దీనికోసం ఇప్పటికే హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో భారీ సెట్‌ను కూడా నిర్మిస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ లాంగ్ షెడ్యూల్‌లో వెంకటేష్, కల్యాణ్‌రామ్‌లపై కామెడీ సీన్స్‌తో పాటు ఓ పాటను కూడా షూట్ చేస్తారట. అంతేకాక, ప్రధాన తారాగణమంతా పాల్గొనగా కథలోని కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లోనే చిత్రీకరిస్తారని వినికిడి.

ఈ సినిమాలో వెంకటేష్ అల్ట్రాస్టైలిష్ లుక్‌లో కనిపిస్తారట. ఆ లుక్‌కి పూర్తి భిన్నంగా కల్యాణ్‌రామ్ లుక్ ఉంటుందని సమాచారం. కుటుంబ భావోద్వేగాలు, కామెడీ ఎలిమెంట్స్ మేళవింపుగా ఈ సినిమా ఉంటుందని తెలుస్తున్నది. నవంబర్‌లోపు షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తి చేసి సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేయాలని అనిల్ రావిపూడి భావిస్తున్నారు. కీర్తి సురేశ్, కృతిశెట్టి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి 'జనవరి 13న విడుదల'అనే టైటిల్‌ని పరిశీలిస్తున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి. జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీత దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సాహు గారపాటి నిర్మాత.



# దేశభక్తి నేపథ్యంలో



కొనంకి కార్తీక్ హీరోగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'సోల్జర్'. '24ఐ7 ఆన్ డ్యూటీ' అనేది ఉపశీర్షిక. శ్రద్ధ ఖత్రి దర్శకత్వంలో కేవీ నాయుడు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నది. తాజాగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. శక్తివంతమైన సైనికుడిగా కనిపిస్తున్న కొనంకి కార్తీక్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. పోస్టర్‌లో కనిపిస్తున్న యుద్ధవాతావరణం, పోరాట ఛాయలు, రెపరెపలాడుతున్న త్రివర్ణ పతాకం సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. దేశ భద్రతకోసం అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైనికులకు ఈ చిత్రం నివాళిగా నిలుస్తుందని, ఆద్యంతం దేశభక్తి నేపథ్యంలోనే ఈ సినిమా సాగుతుందని మేకర్స్ చెబుతున్నారు. ప్రియాంక వర్మ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సందీప్ బద్దుల, నిర్మాణం: కొనంకి ఎంటర్‌టైన్మెంట్స్.

## హృద్యమైన ప్రేమకథ



'కోర్ట్' ఫేమ్ శ్రీదేవి, ఏగన్, ఫెమినా జార్జ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ చిత్రం 'హైకూ'. యువరాజ్ చిన్నసామి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తిచేసుకుంది. కాలేజీ నేపథ్యంలో హృదయాన్ని కదిలించే భావోద్వేగాలతో సాగే చిత్రమిదని, యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులకు కూడా నచ్చుతుందని దర్శకుడు తెలిపారు. నేటి యువత మనోభావాలకు అద్దంపట్టే చిత్రమిదని, కథలోని కొత్తదనం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందని నిర్మాతలు డి.అరుళానందు, మాథేవో అరుళానందు తెలిపారు. అదిర్బి అరుణ్, మైమ్ గోపి, ఇందుమతి, జెన్సన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ప్రియేష్ గురుస్వామి, సంగీతం: సిద్ధుకుమార్, దర్శకత్వం: యువరాజ్ చిన్నసామి.

## 'స్టూడెంట్' మూవీ టీజర్ చూశారా?

దివంగత శ్రీహరి కొడుకు మేఘాంశ్ హీరోగా చేస్తున్న సినిమా 'స్టూడెంట్'. విజేత పరీక్ హీరోయిన్. బెల్లం సిద్ధారెడ్డి నిర్మిస్తున్నారు. బాలు తత్వమసి దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో మూవీ థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. దీనిబట్టి చూస్తే.. ఓ స్టూడెంట్ అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చి ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడనేది స్టోరీలా అనిపిస్తుంది. సరదాగా కాలేజ్ లైఫ్ ఎంజాయ్ చేసే స్టూడెంట్ భాను (మేఘాంశ్ శ్రీహరి).. ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ తరపున పాలిటిక్స్‌లోకి రావడం, అందులో ఉండే ప్రమాదాలను, ఎత్తులు పై ఎత్తులను త్వరగా అర్థం చేసుకోవడం లాంటివి చూపించారు. స్టూడెంట్, రాజకీయాల్లోకి వస్తే ఈ పొలిటికల్ ఆటను ఎలా మార్చేయగలడు అనేది సినిమాలో చూపించబోతున్నారు.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,